TITLE CODE: APTEL16281
తెలుగు దినపత్రిక
# పీపుల్స్ మోటివేషన్
People's Motivation
ఆంధ్రప్రదేశ్ / తెలంగాణ
సంపుటి : 01 | సంచిక : 225 | ఎడిటర్ : ఎం. రమేష్ | మంగళవారం, జులై 16, 2024 | పేజీలు : 08 | వెల రూ. 5.00/-

## ఉప్పొంగుతున్న హుస్సేన్‌సాగర్

ఒక్కరోజు వర్షానికే నిండుకుండలా సాగరం

మరో ఐదు రోజులపాటు భారీ వర్ష హెచ్చరిక



2

## ఏపీలో ఇసుక అక్రమ తవ్వకాల వ్యవహారం

- అక్రమ తవ్వకాలపై రాష్ట్ర ప్రభుత్వం అఫిడవిట్
- ఆగస్ట్ 2 వరకు విచారణ వాయిదా



**న్యూఢిల్లీ,జూలై 15(పీపుల్స్ మోటివేషన్):**

ఏపీలో ఇసుక అక్రమ తవ్వకాల వ్యవహారంపై సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. అక్రమ తవ్వకాల వ్యవహారంపై రాష్ట్ర ప్రభుత్వం అఫిడవిట్ దాఖలు చేసింది. మరిన్ని వివరాలు కోర్టు ముందుంచేందుకు కొంత సమయం కోరింది. గతంలో అధికారులు దాఖలు చేసిన నివేదికలపై అనుమానాలున్నాయని పేర్కొంది. వాస్తవాలు దాఖలు చేయలేదంటూ మీడియాలోనూ కథనాలు వచ్చాయని గుర్తుచేసింది. నివేదికలన్నీ పునఃపరిశీలించి ఆధారాలతో

▶ (మిగతా 2వ పేజీలో..)

# స్థానిక ఎన్నికలపై సీఎం రేవంత్ దృష్టి





## బిసి రిజర్వేషన్ల పెంపునకు కార్యాచరణ

## సచివాలయంలో ఉన్నతస్థాయి సమీక్ష

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల పెంపునకు సంబంధించి కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. పంచాయతీల ఎన్నికలకు సంబంధించి బీసీ రిజర్వేషన్ల పెంపుపై సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికల్లో రిజర్వేషన్ల అమలు, రాబోయే ఎన్నికల్లో వాటి పెంపునకు సంబంధించిన అంశాలను వెల్లడించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. గత పంచాయతీ ఎన్నికల అనుసరించిన విధానం, రానున్న పంచాయతీ ఎన్నికలకు సన్నద్ధమవుతున్న తీరును అధికారులు సీఎం రేవంత్‌కు వివరించారు. ఇప్పటికే కుల గణనకు ఆమోదం తెలిపినందున, దాని ఆధారంగా పంచాయతీ ఎన్నికలకు వెళ్తే ఎలా ఉంటుందని, అందుకు ఎంత సమయం తీసుకుంటారని సీఎం అధికారులను ప్రశ్నించారు.

- హైదరాబాద్,జూలై15(పీపుల్స్ మోటివేషన్):

## పారదర్శక పాలన అందించడానికి ప్రభుత్వం కృషి

### మంత్రి అచ్చన్నాయుడు

**శ్రీకాకుళం,జూలై15(పీపుల్స్ మోటివేషన్):**



ప్రజలకు పారదర్శక పాలన అందించడానికి ప్రభుత్వం కృషి చేస్తోందని, ప్రభుత్వంలో శాఖల సమన్వయంతో అభివృద్ధి ఫలాలు ప్రజలకు చేరుతాయని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, పశు సంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి, మత్స్య శాఖామాత్యులు కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. సోమవారం శ్రీకాకుళం జిల్లా నిమ్మాడ క్యాంపు కార్యాలయంలో డీఆర్డీఏ, డ్వామా, ఎస్సీ కార్పొరేషన్ తదితర శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. గ్రామీణ ప్రాంతాల్లో మహిళా సంఘాలను బలోపేతం చేయాలని సూచించారు. ఉపాధి హామీ పథకాన్ని ఉద్యాన పంటలకు, పశు పోషణ ప్రోత్సాహానికి నూరు శాతం అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పాటించాలని, విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యకర్తల ప్రేమాభిమానాలే పదివేల పూలదండలతో సమానమని ఆయన అన్నారు. తనను కలిసేందుకు వచ్చే వారు శాలువాలు, పూలదండలు, పుష్పగుచ్చాలు వంటివి తీసుకురావద్దని తెలిపారు.

## కోడికత్తి కేసులో బియిల్ రద్దు చేయలేం: సుప్రీం

న్యూఢిల్లీ,జూలై15(పీపుల్స్ మోటివేషన్): కోడికత్తి కేసులో నిందితుడు శ్రీనివాసరావు బెయిల్ రద్దు చేసేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. ఏపీ హైకోర్టు మంజూరు చేసిన బెయిల్ ఉత్తర్వులపై జోక్యానికి అత్యున్నత న్యాయస్థానం అంగీకరించలేదు. 2019 ఎన్నికలకు ముందు విశాఖ విమానాశ్రయంలో అప్పటి ప్రతిపక్ష నేత జగన్‌పై శ్రీనివాసరావు కోడికత్తితో దాడి చేశాడు. ఈ కేసును దర్యాప్తు చేసిన ఎన్ఐఏ.. నిందితుడిని అరెస్ట్ చేసింది. సుమారు ఐదేళ్లు జైల్లో ఉన్న శ్రీనివాసరావుకు హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. దీన్ని రద్దు చేయాలంటూ ఎన్ఐఏ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. దీనిపై విచారణ జరిపిన సుప్రీంకోర్టు ధర్మాసనం బెయిల్ రద్దుకు నిరాకరించింది.

## ఎంత ఎదిగినా ఒదిగి ఉండాల్సిందే

- గత ప్రభుత్వంలో రోడ్డుపైకి రావాలంటేనే భయం చంద్రబాబును జైల్లో పెట్టారు... ఇసుకను దోపిడీ చేశారు
- జనసేన విజయం కోసం పాటుపడ్డ వారికి అండగా నిలవాలి
- ప్రజాప్రతినిధులు అవగాహనతో ముందుకు సాగాలి
- జనసేనాని పవన్ కల్యాణ్ హెచ్చరిక



2



## గత ప్రభుత్వంలో కానరాని అభివృద్ధి

### రాజ్యమేలిన అవినీతి, అక్రమాలు

### బిజెపి అభినందన సభలో పురంధేశ్వరి

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

# ఏపీలో ఇసుక అక్రమ తవ్వకాల వ్యవహారం

(మొదటి పేజీ తరువాయి)

వివరాలు సేకరిస్తామని తెలిపింది. పూర్తి వివరాలను కోర్టు ముందుంచుతామని ప్రభుత్వం తరపు న్యాయవాదులు చెప్పారు. మరోవైపు పూర్తిస్థాయి నివేదిక సమర్పణకు తమకూ సమయం కావాలని కేంద్రం కోరింది. 6 వారాల సమయం కావాలని కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖ తెలిపింది. ఇప్పటికే తాము 7 జిల్లాల్లో తనిఖీలు జరిపి నివేదికను కోర్టు ముందుంచినట్లు చెప్పింది. మిగిలిన జిల్లాల్లోనూ తనిఖీలు జరిపేందుకు 6 వారాల సమయం కావాలని కోరింది. తమ ఆధారాలు పరిగణనలోకి తీసుకోవాలని పిటిషనర్ దండా నాగేంద్రకుమార్ విజ్ఞప్తి చేశారు. వాదనలు విన్న జస్టిస్ అభయ్ ఎస్ వోకా ధర్మాసనం విచారణను ఆగస్టు 2కు వాయిదా వేసింది. ఆగస్టు 2 కల్లా ఏపీలో ఇసుక అక్రమ తవ్వకాలపై నివేదిక ఇవ్వాలని ఆదేశించింది. గత ప్రభుత్వ హయాంలో ఇసుక అక్రమాలకు సంబంధించి పిటిషన్‌పై సోమవారం సుప్రీంలో విచారణకు వచ్చింది. జస్టిస్ అభయ్ ఒకా ధర్మాసనం పిటిషన్‌పై విచారణ జరిపింది. తదుపరి విచారణను ఆగస్టు 2కు ఉన్నతన్యాయస్థానం వాయిదా వేసింది. ఎపీలో ప్రభుత్వం మారిందని ఏపీ ప్రభుత్వం తరపు న్యాయవాది హుజెఫా అహ్మదీ... సుప్రీంకోర్టుకు తెలిపారు. గత అధికారులు ఇసుక తవ్వకాల్లో పెద్దగా ఉల్లంఘనలు జరగలేదని నివేదిక ఇచ్చారన్నారు. అదే సమయంలో మీడియాలో అందుకు విరుద్ధంగా ప్రసారాలు వచ్చాయని.. అందువల్ల రెండిటినీ పరిశీలించి సమగ్ర నివేదిక ఇవ్వాలని ఏపీ ప్రభుత్వం సమయం కోరిందని కోర్టుకు తెలిపారు. నివేదికతో పాటు ఉల్లంఘనపై ఎలాంటి చర్యలు తీసుకున్నారో అఫిడవిట్ దాఖలు చేయాలని సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఎపీలో 7 జిల్లాల్లో అక్రమ ఇసుక తవ్వకాలపై తనిఖీలు పూర్తి చేసామని, మరో ఆరు జిల్లాల్లో తనిఖీలు చేయాల్సి ఉందని సుప్రీంకోర్టుకు కేంద్ర పర్యావరణ శాఖ తరపు న్యాయవాది తెలిపారు. మరో ఆరు జిల్లాల్లో సర్వే పూర్తి చేసేందుకు ఆరు వారాల సమయం ఇవ్వాలని కోరారు. ఏపీలో ఇసుక అక్రమ తవ్వకాలపై కేంద్ర పర్యావరణ శాఖ మధ్యంతర నివేదిక÷ల్ చేసింది. ఏపీలో ఇసుక అక్రమాలపై పూర్తి స్థాయి నివేదిక÷ల్ చేస్తామని సుప్రీంకోర్టుకు పర్యావరణ శాఖ తరపు న్యాయవాది తెలియజేశారు. ఈ క్రమంలో ఏపీలో ఇసుక అక్రమాలపై విచారణను సుప్రీం ధర్మాసనం ఆగస్టు 2కు వాయిదా వేసింది. కాగా... ఏపీలో ఇసుక అక్రమాలపై గతంలో కూడా సుప్రీం సీరియస్ అయిన విషయం తెలిసిందే. ప్రతి ఇసుక రీచ్‌ను సందర్శించి అక్కడ జరిగిన అక్రమాలపై నివేదిక ఇవ్వాలని కేంద్ర కమిటీకి సుప్రీం ఆదేశించింది. ఇసుక అక్రమాలను ఖరారు చేసి గతంలో జేపీ వెంచర్స్‌కు గ్రీన్ ట్రిబ్యునల్ భారీ జరిమానా విధించిన సంగతి విధితమే.

## కులమత బేధాలకు అతీతంగా మొహరం పండగ

**అలారుదిన్నె గ్రామంలో కొలువుతీరిన పీర్లు**

**అలారుదిన్నె టిడిపి యువ నాయకులు సతీష్ నాయుడు**






**దేవనకొండ, జులై 15 (పీపుల్స్ మోటివేషన్):-**

దేవనకొండ మండలంలోని అలారుదిన్నె గ్రామ చావడిలో గురువారం పీర్లను కూర్చోబెట్టారు చావడి ధర్మకర్తలు మాట్లాడుతూ ప్రతి ఏడాది లాగానే ఈ సారీ కూడా పీర్ల పండగను ఘనంగా నిర్వహించనున్నారు సోమవారం మొదలై వరుసగా మూడు రోజులు పాటు జరుపుకుంటారు అలాగే ప్రజలు వేషధారణలో అలాయి గుంత చుట్టూ తిరుగుతూ మొక్కులు చెల్లించుకుంటారు ఈ పీర్ల పండుగను చూడడానికి పక్క ఊర్ల ప్రజలు వచ్చి వీక్షిస్తారు అని గ్రామ ప్రజలు అన్నారు.

## కులమత బేధాలకు అతీతంగా మొహరం పండగ

**కొత్తపేట గ్రామంలో కొలువుతీరిన పీర్లు**

**కొత్తపేట జనసేన దేవనకొండ మండల కన్వీనర్ వీరేష్**





**దేవనకొండ, జులై 15 (పీపుల్స్ మోటివేషన్):-**

దేవనకొండ మండలంలోని కొత్తపేట గ్రామ చావడిలో గురువారం పీర్లను కూర్చోబెట్టారు చావడి ధర్మకర్తలు మాట్లాడుతూ ప్రతి ఏడాది లాగానే ఈ సారీ కూడా పీర్ల పండగను ఘనంగా నిర్వహించనున్నారు సోమవారం మొదలై వరుసగా మూడు రోజులు పాటు జరుపుకుంటారు అలాగే ప్రజలు వేషధారణలో అలాయి గుంత చుట్టూ తిరుగుతూ మొక్కులు చెల్లించుకుంటారు ఈ పీర్ల పండుగను చూడడానికి పక్క ఊర్ల ప్రజలు వచ్చి వీక్షిస్తారు అని గ్రామ ప్రజలు అన్నారు.

## కెఎల్ రావు స్ఫూర్తితో పోలవరం పూర్తి

**జయంతి సభలో మంత్రి నిమ్మల రామానాయుడు**

**విజయవాడ,జూలై15(పీపుల్స్ మోటివేషన్):**

నదులు అనుసంధానం గురించి చెప్పిన గొప్ప వ్యక్తి కేఎల్ రావు అని.. ఉమ్మడి ఏపీకి తాగు, సాగునీరు అందించిన వ్యక్తి కేఎల్ రావు అంటూ ఏపీ నీటి పారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. నాగార్జున సాగర్ లాంటి అతిపెద్ద ప్రాజెక్టును రాతితో కట్టారని.. కేఎల్ రావు ఆలోచనతో పోలవరం ప్రాజెక్టు త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు. విజయవాడలో కేఎల్ రావు 120వ జయంతి కార్యక్రమాన్ని ఇరిగేషన్ అధికారులు ఘనంగా నిర్వహించారు.

## స్థానిక ఎన్నికలపై సిఎం రేవంత్ దృష్టి

**బిసి రిజర్వేషన్ల పెంపునకు కార్యాచరణ**

**సచివాలయంలో ఉన్నతస్థాయి సమీక్ష**




**హైదరాబాద్,జూలై15(పీపుల్స్ మోటివేషన్):**

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల పెంపునకు సంబంధించి కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. పంచాయతీల ఎన్నికలకు సంబంధించి బీసీ రిజర్వేషన్ల పెంపుపై సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికల్లో రిజర్వేషన్ల అమలు, రాబోయే ఎన్నికల్లో వాటి పెంపునకు సంబంధించిన అంశాలను వెల్లడించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. గత పంచాయతీ ఎన్నికల అనుసరించిన విధానం, రానున్న పంచాయతీ ఎన్నికలకు సన్నద్ధమవుతున్న తీరును అధికారులు సీఎం రేవంత్‌కు వివరించారు. ఇప్పటికే కుల గణనకు ఆమోదం తెలిపినందున, దాని ఆధారంగా పంచాయతీ ఎన్నికలకు వెళ్తే ఎలా ఉంటుందని, అందుకు ఎంత సమయం తీసుకుంటారని సీఎం అధికారులను ప్రశ్నించారు. కర్ణాటకలో 2015 లో, బిహార్‌లో 2023లో కుల గణన చేశారని, ఆంధ్రప్రదేశ్‌లో కుల గణన చేసిన వివరాలు ఇంకా బయటపెట్టలేదని అధికారులు వివరించారు. 2011లో కేంద్ర ప్రభుత్వం అనుసరించిన కుల గణన ఫార్మాట్ 53 కాలమ్స్‌తో ఉందని, దానికి మరో మూడు కాలమ్స్ జోడించి కుల గణన చేపడితే కనీసం అయిదున్నర నెలల సమయం పడుతుందని అధికారులు వివరించారు. బీసీ రిజర్వేషన్ల పెంపుతో పాటు స్థానిక సంస్థలకు కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే నిధులు ఆగిపోకుండా త్వరగా ఎన్నికలు నిర్వహించేందుకు అవసరమైన ప్రణాళిక సిద్ధం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. సమావేశంలో రిజర్వేషన్ల పెంపు అంశంపై సుదీర్ఘ చర్చ సాగింది. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, వైద్యారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర రాజనరసింహ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, రాష్ట్ర మాజీ మంత్రి కె.జానారెడ్డి, బీసీ కమిషన్ చైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్ రిజర్వేషన్ల పెంపు సాధ్యాసాధ్యాలపై తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఉమ్మడి రాష్ట్రం నుంచి తెలంగాణలో జరిగిన పంచాయతీ ఎన్నికల వరకు అనుసరించిన విధానాలు, వివిధ రాష్ట్రాల స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లపై సుప్రీంకోర్టులో దాఖలైన కేసులు, వాటి తీర్పులు, పర్యవసానాలను మాజీ మంత్రి జానారెడ్డి వివరించారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందిస్తూ పంచాయతీ ఎన్నికల్లో రిజర్వేషన్ల అమలుకు ఇప్పటి వరకు అనుసరించిన విధానాలపై కాల క్రమ పట్టిక రూపొందించాలని, ఏవైనా సందేహాలు వస్తే మాజీ మంత్రి జానారెడ్డితో పాటు పంచాయతీరాజ్ శాఖ నిపుణులు, మాజీ ఉన్నతాధికారుల సలహాలు తీసుకోవాలని, చట్టపరమైన విషయాల్లో అడ్వకేట్ జనరల్‌తో చర్చించాలని సూచించారు. మిగతా రాష్ట్రాలు రిజర్వేషన్ల విషయంలో అనుసరిస్తున్న విషయాలపై అధ్యయనం చేయాలని ఆదేశించారు. త్వరగా ఆయా అంశాలపై నివేదిక రూపొందిస్తే శాసనసభ సమావేశాలకు ముందే మరోసారి సమావేశమై ఈ అంశంపై తుది నిర్ణయం తీసుకుందామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ముఖ్యమంత్రి ముఖ్య కార్యదర్శి వి.శేషాద్రి, ముఖ్యమంత్రి కార్యదర్శి డాక్టర్ జి.చంద్రశేఖర్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి డి.ఎస్.లోకేష్ కుమార్, న్యాయశాఖ కార్యదర్శి రెండ్ల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పొంగుతున్న హుస్సేన్‌సాగర్

**ఒక్కరోజు వర్షానికే నిండుకుండలా సాగరం**

**మరో ఐదు రోజులపాటు భారీ వర్ష హెచ్చరిక**

**హైదరాబాద్,జూలై15(పీపుల్స్ మోటివేషన్):**

ఆదివారం కురిసిన భారీ వర్షానికి హైదరాబాద్‌లోని హుస్సేన్‌సాగర్ నిండుకుండలా మారింది. జలాశయంలోకి ఎగువ నుంచి భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. హుస్సేన్‌సాగర్ జలాశయం పూర్తి స్థాయి నీటిమట్టం 514 అడుగులు. ప్రస్తుతానికి నీటి మట్టం 513 అడుగులు దాటింది. ఎగువన కురుస్తున్న వర్షాలకు వరద నీరు మొత్తం హుస్సేన్‌సాగర్‌లో చేరుతోంది. కూకట్‌పల్లి, బంజార, బుల్కాపూర్ నాలాల నుంచి భారీగా వరద వస్తోంది. హుస్సేన్ సాగర్ 2 గేట్లు ఎత్తి వరదనీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. నీటిమట్టం పెరిగితే ఎలాంటి చర్యలు తీసుకోవాలనే అంశంపై జీహెచ్‌ఎంసీ అధికారులు పరిశీలన చేశారు. మళ్లీ రానున్న 24 గంటల్లో వర్షాలు కురిసే నేపథ్యంలో ముంపునకు గురయ్యే కవాడిగూడ, మిగిలిన ప్రాంతాల ప్రజలనూ జీహెచ్‌ఎంసీ అధికారులు అప్రమత్తం చేశారు. నైరుతి రుతుపవనాల కారణంగా ఇప్పటికే రెండు తెలుగు రాష్ట్రాల్లో జోరు వానలు కురుస్తున్నాయి. నేటి నుంచి ఐదు రోజుల పాటు తెలుగురాష్ట్రాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. నైరుతి రుతుపవనాలు బలపడటానికి తోడు.. అల్ప పీడన ప్రభావంతో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని చెప్పారు. ఈ వర్షాలు ఈ రోజు నుంచి ఐదు రోజుల పాటు అంటే జులై 18 వరకు ఈ వర్షాలు పలు జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని కొన్ని జిల్లాలకు వర్ష సూచన చేసింది. ఆంధ్రప్రదేశ్‌లో నైరుతి రుతుపవనాలకు తోడు ఆవర్తనం ప్రభావంతో వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం చెప్పింది. ఏపీకి భారీ వర్షసూచన చేసింది వాతావరణశాఖ. రాష్ట్రంలో అల్లూరి సీతరామరాజు, ఎన్టీఆర్, కృష్ణ, ఏలూరు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ ను అమరావతి వాతావరణ శాఖ జారీ చేసింది. ఇక ఏపీలో మిగిలిన జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. నేడు, రేపు కోస్తా జిల్లాల్లో భారీవర్షాలు కురిసే అవకాశం ఉండగా.. అలాగే, రాయలసీమలో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది. పిడుగులతో కూడిన భారీ వర్షాలు పడే అవకాశం ఉన్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గంటకు 30-40 కి.మీ వేగంతో ఈదురు గాలులు వీస్తాయని తెలిపింది. భారీ వర్షాల నేపథ్యంలో మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని హెచ్చరించింది. రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ విపత్తుల నిర్వహణ సంస్థ సూచించింది.

**తెలంగాణాకు భారీ వర్ష సూచన..**

÷లంగాణలో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. తెలంగాణ రాష్ట్రంలో ప్రధానంగా పశ్చిమ, నైరుతి దిశల నుండి ఎక్కువ స్థాయిలో గాలులు వీచే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో కొత్తగూడెం, ఖమ్మం, సూర్యపేట, మహబూబాబాద్ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేయగా.. మిగిలిన జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. బలమైన నైరుతి రుతుపవనాలకు తోడు.. సముద్ర మట్టానికి 3.1కి.మీ. నుంచి 7.6 కి.మీ. మధ్యలో ఆవర్తనం కొనసాగుతుందని వాతావరణశాఖ చెప్పింది. రాష్ట్రంలో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని.. పలుచోట్ల ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది.

## గత ప్రభుత్వంలో కానరాని అభివృద్ధి

**రాజ్యమేలిన అవినీతి, అక్రమాలు**

**బిజెపి అభినందన సభలో పురంధేశ్వరి**




**విశాఖపట్నం,జూలై15(పీపుల్స్ మోటివేషన్):**

గత ప్రభుత్వంలో సంక్షేమం తప్ప అభివృద్ధి శూన్యమని బిజెపి అధ్యక్షురాలు, ఎంపి పురందరేశ్వరి అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో అవినీతి తప్ప రోడ్లు, పరిశ్రమలు, ఉద్యోగాలు లేవని విమర్శించారు. కూటమి ప్రభుత్వంలో భాగస్వామిగా ఉన్నప్పటికి ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని పురందరేశ్వరి పేర్కొన్నారు. కూటమిలో ఉన్న టీడీపీ, జనసేన, బీజేపీ పరస్పరం సమన్వయంతో ముందుకుపోవడం వల్లే ఈ భారీ విజయం సాధించామని ఏపీ బీజేపీ అధ్యక్షురాలు పురందరేశ్వరి తెలిపారు. సోమవారం బీజేపీ ప్రజాప్రతినిధుల అభినందన సభ నిర్వహించారు. ఈ సభకు ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎంపీలు హాజరయ్యారు. గత ప్రభుత్వ పరిపాలనలో ప్రజలు విసిగిపోయారని.. దీంతో కూటమికి చరిత్రలో ఎన్నడూ లేని విధంగా భారీ విజయాన్ని ప్రజలు అందించారని ఆరోగ్యశాఖామంత్రి సత్యకుమార్ తెలిపారు. వైసీపీకి ప్రతిపక్ష హోదా కూడా రాలేదంటే జగన్ పాలనతో ప్రజలు ఎంత విసిగిపోయరో అర్థం అవుతుందని అన్నారు. అన్నీ శాఖలను పూర్తిగా వైసీపీ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని మండిపడ్డారు. అన్ని ప్రభుత్వ శాఖల్లో అప్పులు చేసి రాష్ట్రాన్ని అప్పులాంధ్రప్రదేశ్‌గా జగన్ మార్చేశారని విమర్శించారు.మళ్లీ సీఎం అయ్యి రుషికొండ మీద కట్టుకున్న విలాసవంతమైన భవనంలో ఉందామనుకున్నారని అన్నారు. కానీ ప్రజలు ఇచ్చిన షాక్‌కి జగన్‌కి దిమ్మ తిరిగి బొమ్మ కనిపించిందని విమర్శించారు.వైసీపీ నేతలు చాలా మంది అవినీతి చేశారని తప్పు చేసిన వారిని వదలమని హెచ్చరించారు. కేంద్రం నిధులు ఇస్తే ప్రతి పథకానికి జగన్ పేరు పెట్టుకున్నారని ధ్వజమెత్తారు. తనకు ఎంపీ టికెట్ ఇవ్వవద్దని తమ పార్టీలో కొంతమంది నేతలు అడ్డుకున్నారని కేంద్ర సహాయమంత్రి శ్రీనివాస్ వర్మ తెలిపారు. పార్లమెంటు టికెట్ కావాలంటే రూ. 100కోట్లు కావాలని, అంత మొత్తం తన దగ్గర లేదని.. తనను రూ. 100 కోట్లతో సమానమైన కార్యకర్తలు గెలిపించారని చెప్పారు. పార్టీ కార్యక్రమాల కోసం తన ఆస్తిని అమ్ముకొని చేసే వ్యక్తిని తానని చెప్పారు. గడిచిన ఐదేళ్లలో తమను ఇబ్బంది పెట్టిన వాళ్లకి రిటర్న్ గిఫ్ట్ ఇస్తాం, ఎవరిని వదలిపెట్టామని శ్రీనివాస్ వర్మ హెచ్చరించారు.

## ఎంత ఎదిగినా ఒదిగి ఉండాల్సిందే

**గత ప్రభుత్వంలో రోడ్డుపైకి రావాలంటేనే భయం**

**చంద్రబాబును జైల్లో పెట్టారు...ఇసుకను దోపిడీ చేశారు**

**జనసేన విజయం కోసం పాటుపడ్డ వారికి అండగా నిలవాలి**

**ప్రజాప్రతినిధులు అవగాహనతో ముందుకు సాగాలి**

**జనసేనాని పవన్ కల్యాణ్ హెచ్చరిక**

**గుంటూరు,జూలై15(పీపుల్స్ మోటివేషన్):**

వైకాపా ప్రభుత్వ హయాంలో రోడ్డుపైకి రావాలంటే భయమేసే పరిస్థితి ఉండేదని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో సామాజిక మాధ్యమంలో పోస్టు పెట్టాలంటే భయం. ఇంట్లో వాళ్లపై కూడా దుర్భాషలాడిన పరిస్థితిని చూశామని అన్నారు. మంగళగిరిలోని జనసేన పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పార్టీ ప్రతినిధుల భేటీలో ఆయన మాట్లాడారు.పార్లమెంటు సభ్యుడిని బంధించి కొట్టించిన తీరు చూశాం. సుదీర్ఘ అనుభవం, సీఎంగా పనిచేసిన చంద్రబాబును కూడా జైలులో పెట్టారు. అడ్డగోలుగా ఇసుక దోపిడీ, భూ కుంభకోణాలు చేశారు. అందుకే ఐదు కోట్ల మంది ఒక్కటై అరాచక ప్రభుత్వానికి బుద్ధి చెప్పారని అన్నారు. నేను ప్రధాని మోదీ గుండెల్లో ఉన్నా.. ఆయన పక్కన నిల్చొని ఫొటో దిగాల్సిన అవసరం లేదు. అధికారం కోసం కాదు.. ప్రజల కోసం పోరాటం చేశాం. జనసేన తీసుకున్న మంత్రి పదవులు కూడా ప్రజలతో నిత్యం సంబంధం ఉన్నవి. మన పార్టీ ఎంపీలు ప్రజా సమస్యలపై పార్లమెంటులో మాట్లాడాలని అన్నారు. అన్ని అంశాలపై అవగాహన పెంచుకోవాలి. ఎంత సాధించినా తగ్గి ఉండటం అవసరం. ఎన్టీఆర్ పార్టీ పెట్టినప్పుడు కూడా ఇలాంటి మెజార్టీ రాలేదని స్పీకర్ అయ్యన్నపాత్రుడు నాతో అన్నారు. వైకాపా వాళ్లు మనకు ప్రత్యర్థులు మాత్రమే, శత్రువులు కాదు. చేతగాక కాదు.. కక్ష సాధింపు చర్యలు ఎవరికీ మంచిది కాదు. వైకాపా చేసిన తప్పులు మనం చేయకూడదని అన్నారు. అలాగని వాళ్లు చేసిన తప్పులు సహించేదిలేదు.. చట్టపరంగా చర్యలు ఉంటాయి. జనసేన తరపున పోటీ చేసిన మొత్తం 21 మందిని గెలిపించారు. పోటీ చేసిన చోటే కాదు.. చేయని చోట్లా వీర మహిళలు, జనసైనికులు తీవ్రంగా పోరాడారు. బాధ్యతలు మోసే ప్రతిఒక్కరికీ నేను అండగా ఉంటానని అన్నారు. జనసైనికులు, వీర మహిళలు నావైపు బలంగా నిలబడ్డారు. ఎలాంటి పదవి ఆశించకుండా పోరాడారు. ఊహించని మెజారిటీతో గెలవడం గొప్ప విషయం. పంచాయతీల్లో బ్లీచింగ్‌కు కూడా డబ్బులు లేవు. ఏడీబీ ద్వారా నిధులు తెచ్చేందుకు మాట్లాడుతున్నాం. సీఎం చంద్రబాబు అనుభవం రాష్ట్రానికి అవసరం. నేను ప్రధాని మోదీని ఇప్పటివరకూ ఏం అడగలేదు. ఇప్పుడు రాష్ట్రం కోసం అడుగుతా. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ వద్దని చెబుతా. రైల్వే జోన్ ఏర్పాటు గురించి, 25 లక్షల ఉద్యోగాలు కావాలని అడుగుతా అని పవన్ తెలిపారు. పార్టీని అంచెలంచెలుగా పెరిగేలా చేయడంలో పవన్ చాలా ఓపికతో.. వ్యూహంతో వ్యవహరించారని మంత్రి నాదెండ్ల మనోహర్ పార్టీ తరపున గెలిచిన ప్రజా ప్రతినిధులను అధినేత, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సత్కరించారు. ముందుగా మంత్రి నాదెండ్లను సత్కరించారు. ప్రజా ప్రతినిధులకు శాలువా కప్పి, గిఫ్ట్ గా కూరగాయలు అందించి పవన్ సన్మానించారు. అనంతరం పవన్ కళ్యాణ్‌ను జనసేన ప్రజా ప్రతినిధులు సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వంలో ఉన్నామని... మిత్రపక్షాలతో సమన్వయంతో వెళ్లాలన్నారు. క్షేత్ర స్థాయిలో ఎలాంటి ఇబ్బంది.. మచ్చ రాకుండా అందరూ పని చేయాలని మంత్రి సూచించారు. పదవులు మనకొచ్చాయి.. కానీ మన కోసం పని చేసిన జనసైనికులు, వీర మహిళలను మరువద్దు. క్షేత్ర స్థాయిలో పార్టీని బలోపేతం చేయాలి. పార్టీ మీద, ప్రభుత్వం మీద దుష్ప్రచారం మొదలు పెడతారు.. తిప్పి కొట్టాలి. కూటమి ప్రభుత్వం అమలు చేసే పథకాలు.. అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన పెంచుకోవాలి. నిజాయితీగా పని చేయాలి. గత ప్రభుత్వం సంక్షేమం పేరుతో దోపిడీ చేసింది. త్వరలో క్రియాశీల సభ్యత్వాన్ని ప్రారంభించనున్నాం. గతంలో తక్కువ సంఖ్యలోనే క్రియాశీలక సభ్యులను చేర్పించాం. ఇప్పటి వరకు సుమారు కార్యకర్తలకు ఆర్థిక సాయం కింద రూ. 18 కోట్లు అందించామని చెప్పుకొచ్చారు. ప్రభుత్వంలో ప్రతి జనసైనికుడూ భాగస్వామే అని తెలిపారు.ప్రభుత్వం విడుదల చేసే శ్వేత పత్రాలపై అవగాహన పెంచుకోవాలని.. ప్రజలకు వివరించాలన్నారు.ఇది మన ప్రభుత్వమని.. పార్టీకి.. పవన్‌కు మంచి పేరు వచ్చే విధంగా పని చేయాలన్నారు. పవన్ కళ్యాణ్ టీం అంటే ఇదీ అని అందరూ గొప్పగా చెప్పుకునేలా పని చేయాలన్నారు. గత ఎన్నికల్లో ప్రజలు సైలెంటుగా ఓటేశారని.. ఎన్నికల ముందు వరకు ఏ మాత్రం బయటపడని ప్రజలు.. ఎన్నికల్లో తామేంటో చూపించారని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు.



తెలుగు దినపత్రిక
# పీపుల్స్ మోటివేషన్
People's Motivation

మంగళవారం | జూలై | 16 | 2024



# పెండింగ్‌లో ఉన్న నాడు నేడు పనులను త్వరగా చేపట్టాలి







**ంగత ప్రభుత్వంలో నాడు నేడు లో జరిగిన అక్రమాలపై విచారణ జరిపించాలి**

**నంద్యాల, జులై 15 (పీపుల్స్ మోటివేషన్):-**

గత ప్రభుత్వంలో పాఠశాలల అభివృద్ధి కోసం నాడు నేడు ద్వారా బడ్జెట్ విడుదల అయ్యి ప్రస్తుతం పెండింగ్ లో ఉన్న పనులను ఈ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పూర్తి చేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం నంద్యాల జిల్లా కార్యదర్శి రాంబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నేడు నంద్యాల పట్టణంలోని కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు జిల్లా అధ్యక్షుడు పవన్ అధ్యక్షత వహించారు. అనంతరం కలెక్టర్ రాజకుమారి కి పి డి ఎస్ యు ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. స్పందించిన జిల్లా కలెక్టర్ సమస్యను రాష్ట్ర ప్రభుత్వానికి పంపుతామని మరియు నాడు నేడు లో ఎవరైతే అక్రమాలు చేసారో వారిపై విచారణకు ఆదేశిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. నంద్యాల జిల్లా వ్యాప్తంగా పెండింగ్ లో వున్నా నాడు నేడు పనులను త్వరగా చేపట్టాలని పీ డీ ఎస్ యూ గా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాం గత ప్రభుత్వం నాడు నేడు ద్వారా పాఠశాలలు అభివృద్ధి చేస్తామని చెప్పి మధ్యలోనే పనులను ఆపేసిందని దాని వలన విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలియజేస్తున్నాం పాఠశాలలో తరగతి గదులు పూర్తి కాక విద్యార్థులు చెట్ల కింద విద్యను అభ్యసిస్తున్నారని ఆ పనులను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పూర్తి చేయాలని కోరుతున్నాం గత ప్రభుత్వం నాడు నేడు కు దాదాపుగా 300 కోట్ల వరకు బడ్జెట్ కేటాయించిందని కానీ ఇసుక కొరత వల్ల ఎక్కడి పనులను అక్కడి నిలిపివేసిందని అందులో చాలా అక్రమాలు జరిగాయని వాటి పైన కూడా విచారణ జరిపించి దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మరియు సంక్షేమ హాస్టల్ సమస్యలను పరిష్కరించాలని పెండింగ్ లో మెస్,కాస్మోటిక్ బిల్లులు తక్షణమే విడుదల చేయాలని హాస్టల్ లకు సన్న బియ్యం సరఫరా చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమం లో నాయకులు సతీష్, వేణు, సందీప్, ఆరిఫ్ పాల్గొన్నారు.

# రైతు భరోసా సమావేశంలో పాల్గొన్న దొంతి

**నర్సంపేట, జులై 15 (పీపుల్స్ మోటివేషన్):-**



ఉమ్మడి వరంగల్ జిల్లాలో రైతు భరోసా అభిప్రాయ సేకరణ సమావేశంలో పాల్గొన్న ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఉమ్మడి వరంగల్ జిల్లా రైతుల అభిప్రాయాలు, సలహాలు, సూచనలు, తదుపరి అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు,జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# నంద్యాలలో లేబర్ కార్డుల నమోదు కార్యక్రమం

**నంద్యాల, జులై 15 (పీపుల్స్ మోటివేషన్):-**




నంద్యాల పట్టణంలోని నంద్యాల జిల్లా సగర సేవా సంఘం కార్యాలయంలో సోమవారం లేబర్ కార్డుల గురించి అవగాహన మరియు లేబర్ కార్డుల దరఖాస్తుల నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. నంద్యాల జిల్లా సగర సేవా సంఘం అధ్యక్షులు ఇమ్మడి అనిల్ రామయ్య ఆధ్వర్యంలో దరఖాస్తులను స్వీకరించారు. వారు మాట్లాడుతూ.. లేబర్ కార్డుల వల్ల అసంఘటిత కార్మికులకు ఎన్నో ప్రయోజనాలు చేకూరుతాయని తెలిపారు. కార్యక్రమంలో సగర సేవా సంఘం సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు. రానున్న రోజుల్లో సగర సేవా సంఘం సభ్యులు గ్రామ గ్రామాన పర్యటించి, కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు దగ్గరికి చేయడం జరుగుతుందని తెలిపారు. ఎన్ని అవాంతరాలు ఎదురైనా, ఎంతమంది అడ్డు పడినా సగర సేవా సంఘం నుంచి సేవా కార్యక్రమాలు గ్రామాల్లో నిరంతరం కొనసాగుతూనే ఉంటాయని అధ్యక్షులు ఇమ్మడి అనిల్ రామయ్య తెలిపారు.

# టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి నాయకత్వాలకు సరియగు న్యాయం జరిగేనా

**ఆశావాహులు ఎక్కువయ్యారు.. అవకాశం దక్కేదెవరికో**

**గత 5 సంత్సరాలుగా అవకాశాలు లేక అలసిపోయిన కార్యకర్తలు**

**ప్రభుత్వం రావటంతో పాకులాడుతున్న వర్గీయులు**


**రేయింబగుళ్ళు విజయం కోసం పట్టుబడ్డ అనుయాయులు**

**కోట్ల, కె యి వర్గాలు ఒక్కటవ్వటంతో పెరిగిన ఆశావాహులు..**

**పార్టీని అంటిపెట్టుకున్న కార్యకర్తలు..**

**టీడీపీ బిజెపి జనసేన ఉమ్మడి నాయకత్వాలకు సరియగు న్యాయం జరిగేనా...**

**అలక బూనిన వారు అర్థం చేసుకునే పరిస్థితి ఉందా....**



**డోన్, జులై 15 (పీపుల్స్ మోటివేషన్):-**

డోన్ నియోజకవర్గం ఎమ్మెల్యే గాకోట్లకి తలనొప్పిగా మారిన రేషన్ డీలర్లు ఎంపిక, ఫీల్డ్ అసిస్టెంట్లు నియామకం,అవుట్ సోర్సింగ్ ఉద్యోగ కల్పన మిత్రపక్షాల న్యాయంఒకరికి ఇస్తే మరొకరి ఆవేదన పార్టీకి శ్రమించిన వారికి న్యాయం కోసం కోట్ల శ్రమ మిత్రపక్షల న్యాయం కోసం ముందుకు సాగుతున్న ఫలితం శూన్యం ఒకే తక్కెడలో అందరికీ సమన్యాయం జరిగేనా భవిష్యత్తులో లోకలు తప్పవా తన రాజకీయపునాది శాశ్వతం కోసం పక్కా ప్రణాళికతో ముందుకు కోట్ల సాగేనా దశాబ్దాలుగా టిడిపికి దక్కని విజయాన్ని అందిస్తూ గతం కన్నా మెజార్టీ సాధించి చరిత్ర తిరగరాసిన రాష్ట్రంలో, డోన్ లో టిడిపి అధికారంలో ఉన్న పెను సవాళ్లు తలనొప్పిగా మారనున్నాయని అభిప్రాయాలు రాజకీయ విశ్లేషకులు నుండి వస్తున్నాయి ఎన్ డి ఏ ఉమ్మడి అభ్యర్థిగా ఘన విజయం సాధించిన కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి కి టిడిపి నాయకులు, కార్యకర్తల ఆకాంక్షలు మిత్రపక్షాలు జనసేన,బిజెపి ఆలోచనలు ముఖ్యంగా నియోజకవర్గంలో విజయానికి శ్రమించిన బలహీన వర్గాలు బలిజ, వైశ్య, బి సి,దళితుల అభివృద్ధి కత్తి మీద సాములాగా పరిణమించనున్నాయని అభిప్రాయాలు వస్తున్నాయి టిడిపి విజయం తదుపరి నియోజకవర్గ పరిధిలోని టిడిపి నాయకులు కార్యకర్తలు రేషన్ డీలర్లు ఫీల్డ్ అసిస్టెంట్లు ఔట్సోర్సింగ్ లో ఉపాధి కల్పన కోసం కోట్ల నునిత్యంకలుస్తున్నారు.ఇక్కడే కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి ఎంత ఆలోచన పడుటైన అందరికీ సమ న్యాయం చేయటం ఏ విధంగానే నిరంతరం ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది డోన్, ప్యాపిలి, బేతంచెర్ల పట్టణంలో రేషన్ డీలర్లు ఎంపిక ఉండగా ఒక్కో దుకాణానికి పదిమంది పోటీ పడటంతో ఆయన ఆలోచన ఏ విధంగా ఉండనంత అని అందరికీ పజిల్ విసురుతుంది ఇప్పటికే ఒక ఆలోచన వచ్చిన పట్టణంలో బలిజ, రెడ్డి,ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీలకు ప్రాధాన్యత ఇవ్వాలని ఎమ్మెల్యే ఆలోచన చేస్తున్న ఆ ప్రాధాన్యత క్రమంలో బలహీన వర్గాలకు ఒక్క రేషన్ షాపు కేటాయించటం ఎక్కడి న్యాయమనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి అదేవిధంగా ఆయన విజయానికి శ్రమించిన కాపు జనసేన నాయకులు తమ వర్గానికి న్యాయం చేయాలనే విధంగా ఆలోచించటం ఆయనకు ఈ ప్రక్రియ కత్తి మీద సాము లాంటిదే అనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి రాగద్వేషాలకతీతంగా పార్టీ కోసం శ్రమించిన వారికి అగ్రవర్ణాలుబలహీన వర్గాలు ముస్లిం మైనార్టీ కాపు బ్రాహ్మణ అర్యవైశ్య సామాజిక వర్గాలకు సమన్యాయం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది బలహీన వర్గాలకు రేషన్ షాపు ఇద్దరికి చొప్పున కేటాయించిన క్రమంలో అగ్రవర్ణాలు కేటాయించిన రేషన్ షాపులు సైతం ఇద్దరి చొప్పున కేటాయించకపోతే వివక్షత వచ్చిందనే అభిప్రాయాలు నష్టం చేకూర్చే అవకాశాలు ఉన్నాయి ఇక పురపాలక సంఘం ఏరియా వైద్యశాల ఏఎంసి ఇతర ప్రభుత్వ కార్యాలయాల్లో కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉ ద్యోగ కల్పన అంశంలో అన్ని సామాజిక వర్గాలకు న్యాయం చేయాల్సిన అవసరం ఎంతయింది ఎక్కడ బ్యాలెన్స్ తప్పితే భవిష్యత్తులో టిడిపికి కోట్ల కి భారీ నష్టం కలిగే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని అభిప్రాయాలు రాజకీయ పండితులు నుండి వస్తున్నాయి అదేవిధంగా గ్రామాల్లో సైతం మా పార్టీ అధికారంలోకి వచ్చిందని విర్రవీగుతున్న కొన్ని సామాజిక వర్గాల నాయకుల పోకట్ల వలన భవిష్యత్తు పునాది ఏర్పాటు చేసుకోవాలని భావిస్తున్న కోట్ల కు తీరని నష్టం కలిగే అవకాశం ఉంది గ్రామాల్లో సైతం అన్ని వర్గాలకు సముషిత స్థానం ఇవ్వాల్సిన అవసరం ఎంతయినా ఉంది అది లేనందునే 10సంవత్సరాలనుండి నియోజకవర్గం లో విజయానికి ఆమడ దూరంలో ఎన్నిక వచ్చినా ఉందని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. మరోవైపు మండలాల్లో పార్టీ కోసం శ్రమించిన వారు ఎవరైనా గుర్తించి కులమత వర్గాల సతీతంగా వారికి ప్రాధాన్యత ఇవ్వకుండా గెలిచిన తదుపరి మొక్కులు తీర్చుకున్న మేము మీ పార్టీ అనే వ్యక్తులను దూరంగా ఉంచాల్సిన అవసరం ఎమ్మెల్యే పై ఉందని అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి మరోవైపు ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీకి కొమ్ముకాస్తూ తమ స్వలాభం తమ లాభం తమ ధనజన కోసం శ్రమించే వ్యక్తులను సైతం కోట్ల పక్కన పెట్టకపోతే ఆయన ఆలోచిస్తున్నా రాజకీయ భవిష్యత్తు పునాది పునాది దశలోనే శిథిలమయ్యే పరిస్థితి ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి ఏదేమైనా ఆలోచన పడుతూ పక్క ప్రణాళికతో సాగే కోట్ల కి ఈ అంశాలు ఎప్పుడో ఆలోచింపజేశాయని అందుకు అనుగుణంగానే ఆయన అడుగులు వేస్తాడని అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. మరోవైపు మిత్రపక్షులైన బిజెపి జనసేన ఆకాంక్షలను కూడా ఆయన పరిగణలో తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది డోన్, బేతంచెర్ల తదితర ప్రాంతాల్లో టిడిపికి ఓట్లు పడటానికి జనసేన కేలక పాత్ర వహించగా పట్టణంలో కాపు సామాజిక వర్గం కీలకపాత్ర వహించింది ఈ నేపథ్యంలో వారి ఆకాంక్షలు తెలుసుకొని అందుకు అనుగుణంగా ముందుకు సాగాల్సిన అవసరం ఎమ్మెల్యే కోట్ల పై ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి ఇవన్నీ పరిగణలోకి తీసుకోకుండా భజన చేసే వ్యక్తుల మాటలు విని ముందుకు సాగితే మరల టిడిపి మరో 10ఏళ్ళు వరకు డోన్ లో జండా ఎగరవేసే అవకాశం ఉన్నదని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి వీటన్నిటిని పరిగణలోకి తీసుకొని ఎమ్మెల్యే పక్కా ప్రణాళికతో ముందుకు సాగిపోతే నష్టంజరిగే అవకాశాలు ఉన్నాయని అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.ప్రజలలో గుసగుసలు వినిపించడం ఎక్కువగా ఉంది అని వాపోతున్నారు.

# జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు మహా యజ్ఞం



**దేవనకొండ, జూలై 15 (పీపుల్స్ మోటివేషన్):-**

ఆలూరు నియోజకవర్గం ఇంచార్జి తెర్నేకల్ వెంకప్ప అన్న ఆదేశాల మేరకు దేవనకొండ జనసేన పార్టీ కార్యాలయంలో ప్రెస్ మీట్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈనెల 18 నుండి 28 వరకు జరగనున్న 4వ విడత క్రియాశీలక సభ్యత్వ నమోదు నాలుగో విడత క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ప్రతి ఒక్కరు ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సింది ప్రతి ఒక్క జనసేన నాయకుడు, జనసైనికుడు, వీర మహిళ భాద్యతగా పాల్గొనండి, కొత్త సభ్యత్వ నమోదుతో పాటు, సభ్యత్వ రెన్యువల్ కార్యక్రమం జరిగేలా, ప్రతి జనసైనికుడి కుటుంబానికి రక్షణ ఉద్దేశించిన సభ్యత్వ నమోదు జనసేన పార్టీ అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ ఆలోచనను అమలు చేయాల్సిందిగా కోరుతున్నాము ఈ కార్యక్రమంలో మండల నాయకులు మండల కన్వీనర్ వీరేష్, మండల కో కన్వీనర్, నందు, మండల నాయకులు జగదీశ్,చంటి, రామ లక్ష్మణ్, ఆంటోనీ, మగ్గుల్, రిటైర్డ్ హెచ్ఎం ఎ.ఉచిరప్ప, ఎక్స్ ఆర్మీ రామాంజినేయులు, రాజు, కృపాకర్, బాలు,సతీష్, దానిఫ్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలపై దాడులు హత్యాచారాలు హత్యాయత్నం

**కేసులను చేదించడంలో నిర్లక్ష్యం ఖండించిన మాల మహానాడు నాయకులు**

**దేవనకొండ, జూలై 15 (పీపుల్స్ మోటివేషన్):-**

నెలరోజులుగా తెలుగు రాష్ట్రాలలో మహిళలపై దాడులు హత్యతం కేసులు పెరుగుతున్న పోలీసులు ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నాయని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాల మహానాడు ప్రధాన కార్యదర్శి ఎం నరసప్ప ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కర్నూలు జిల్లా ఆదోని తాలూకా నానాహతి పల్లి గ్రామంలో దళిత మహిళ గుండమ్మ ను అతి దారుణంగా ట్రాక్టర్ తో తొక్కించి చంపిన అగ్రవర్ణ దుండగులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం కర్నూలు జిల్లా మాల మహానాడు నాయకులు జగన్ ఆధ్వర్యంలో జిల్లా లో పాత బస్టాండ్ దగ్గర్లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. పొలం తగాదాలు మానవత్వం మరిచి అగ్రకులానికి చెందిన సుధాకర్ రెడ్డి వారి కుటుంబ సభ్యులు దాదాపు ఆరు మంది కలిసి గుండమ్మ, కొనుగోలు చేసిన పొలంలో అక్రమంగా ట్రాక్టర్ తో దున్నతుండగా అడ్డుకోబోయిన గుండమ్మను అదే ట్రాక్టర్ తో తొక్కించి అక్కడికక్కడే చంపేయడం జరిగిందని దాడికి కారకులైన ముద్దాయిలపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేసి వెంటనే రిమాండ్ తరలించాలని అలాగే ప్రభుత్వపరంగా ఆ కుటుంబానికి రావలసిన ఎస్సీ మానిటరింగ్ రిలీఫ్ ఫండ్ ను మరియు ప్రభుత్వ ఉద్యోగము, ఐదు ఎకరాల భూమిని, ఆ కుటుంబానికి అందజేయాలని పేర్కొన్నారు. అలాగే మరో ఘటన నంద్యాల జిల్లా ముచ్చుమారి గ్రామంలో అభం శుభం తెలియని చిన్నారిని ముగ్గురు మైనర్లు హత్య చేసి చంపిన ఘటన వెలుగులోకి వచ్చి వారం రోజులైనా కేసులు చేదించే విషయంలో కొత్త కొత్త విషయాలు వెలుగులోకి వస్తున్నాయని ఆ చిన్నారి విషయంలో ఏం జరిగిందనే ఉత్కంఠ తెలుగు రాష్ట్రాల ప్రజల గుండెల్లో క్షణక్షణం పాప ఆచూకీ విషయంలో తెలుసుకోవాలని ఆశతో ఎదురుచూస్తున్నా రోజులు గడుస్తున్నాయి తప్ప ఆచూకీ కనిపెట్టడంలో నిర్లక్ష్యం ఎవరిదని ప్రశ్న మొదలైందని తెలియజేశారు. ఒకరోజు క్షుద్ర పూజలకు పాపను బలి ఇచ్చారని మరొక రోజు స్మశానంలో పడేశారని పొంతనలేని కారణాలు వెలుగులోకి వస్తున్నాయి. తప్ప నిజ నిజాలు చేదించడంలో జాప్యం జరుగుతుందని ప్రజల్లో చెలరేగుతున్న ఉత్కంఠను తెరదించి కుటుంబానికి న్యాయం చేయాలని మాల మహానాడు తరపున డిమాండ్ చేశారు. చలో ముచ్చుమరి గ్రామాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు కుంకునూరు కిషోర్ కడిమెట్ల నరసింహులు తదితరులు పాల్గొన్నారు.



# ఆలూరు నియోజకవర్గ అభివృద్ధికి తోడ్పడతాం

**జనసేన పార్టీ నాయకులు వెంకప్ప**




**దేవనకొండ, జూలై 15 (పీపుల్స్ మోటివేషన్):-**

ఆలూరు నియోజకవర్గం ఇంచార్జ్ జనసేన పార్టీ నాయకులు తెర్నేకల్ వెంకప్ప ఆదేశాల మేరకు దేవనకొండ మండలంలోని జనసేన పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో జనసేన నాయకులు మాట్లాడుతూ లోని దేవరగట్టు మాల మల్లేశ్వర స్వామి %ఒ% చిప్పగిరి భోగేశ్వర దేవాలయం ప్రాంతాన్ని పర్యటక కేంద్రంగా అభివృద్ధి పరచాలి .దేవరగట్టు లో మాల మల్లేశ్వర స్వామి ప్రసిద్ధిగాంచినది పుణ్యక్షేత్రం ఇక్కడ కర్రల సమరం ప్రత్యేకత దీనికి వీక్షించడానికి కూడా ఇక్కడికి పక్క రాష్ట్రాల వారు కూడా కర్ణాటక,తమిళనాడు, తెలంగాణ, ప్రజలు వీక్షించడానికి వస్తూ ఉంటారు కావున ఈ పుణ్యక్షేత్రాన్ని పర్యటక ప్రాంతంగా ఏర్పాటు చేయాలని అలాగే చిప్పగిరి భోగేశ్వర స్వామి దేవాలయం ఇక్కడ శిల్ప సంపద కు నిలయం కావున ఈ యొక్క ప్రాంతాన్ని కూడా పర్యట పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి పరచాలని అలాగే జింకల పార్క్ ఏర్పాటు చేసి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని నంద్యాల జిల్లాకు వచ్చిన రాష్ట్ర పర్యటకశాఖ, సినిమాటో గ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ కి వినతి పత్రం అందజేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో జనసేన నాయకులు, వీరేష్, జగదీశ్, చంటి, రిటైర్డ్ హెచ్ఎం ఎ.ఉచిరప్ప, ఎక్స్ ఆర్మీ రామాంజినేయులు, రాజు, కృపాకర్,సతీష్, ఎర్రం దానిఫ్ తదితరులు పాల్గొన్నారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

# హైదరాబాద్ నగరాన్ని ముంచెత్తుతున్న వర్షం





**లోతట్టు ప్రాంతాలు జలమయం..**

**హైదరాబాద్, జూలై 15 (పీపుల్స్ మోటివేషన్) :**

నగరంలోని పలు ప్రాంతాల్లో భారీగా వర్షాలు కురుస్తున్నాయి. చింతల్, సుచిత్ర, బాలానగర్, ఐడీపీఎల్, జీడిమెట్ల, సికింద్రాబాద్, బేగంపేట్ బోయిన్పల్లి, ప్యారడైజ్, చిలకలగూడ, ప్యాట్నీ, మారేడుపల్లి, అడ్డగుట్ట సహా పలు ప్రాంతాల్లో కుండపోత వర్షాలు కురుస్తున్నాయి. దీంతో లోతట్టు ప్రాంతాలు పూర్తిగా జలమయం అయ్యాయి. రోడ్లపై పెద్దఎత్తున వర్షపు నీరు చేరడంతో వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పలు ప్రాంతాల్లో అధికారులు విద్యుత్ సరఫరా సైతం నిలిపివేశారు. హైదరాబాద్: నగరంలోని పలు ప్రాంతాల్లో భారీగా వర్షాలు కురుస్తున్నాయి. చింతల్, సుచిత్ర, బాలానగర్, ఐడీపీఎల్, జీడిమెట్ల, సికింద్రాబాద్, బేగంపేట్ బోయిన్పల్లి, ప్యారడైజ్, చిలకలగూడ, ప్యాట్నీ, మారేడుపల్లి, అడ్డగుట్ట సహా పలు ప్రాంతాల్లో కుండపోత వర్షాలు కురుస్తున్నాయి. దీంతో లోతట్టు ప్రాంతాలు పూర్తిగా జలమయం అయ్యాయి. రోడ్లపై పెద్దఎత్తున వర్షపు నీరు చేరడంతో వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పలు ప్రాంతాల్లో అధికారులు విద్యుత్ సరఫరా సైతం నిలిపివేశారు.

**వర్షాలపై మేయర్ విజయలక్ష్మి, కమిషనర్ ఆమ్రపాలి సమీక్ష...**

హైదరాబాద్‌లో కురుస్తున్న వర్షాల నేపథ్యంలో జోనల్ కమిషనర్లు, ఈవీడీఎం టీమ్‌లతో నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి, కమిషనర్ ఆమ్రపాలి టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. నాళాల వద్ద ప్రమాద హెచ్చరికలు ఏర్పాటు చేయాలని వారిని ఆదేశించారు. ఈదురు గాలులకు చెట్లు విరిగే ప్రమాదం ఉన్నందున ఈవీడీఎం సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వాటర్ లాగింగ్ ప్రాంతాల్లో పరిస్థితిని ఎప్పటికప్పుడు పరిశీలించాలని కమిషనర్ ఆమ్రపాలి అధికారులను ఆదేశించారు. భారీ వర్షం పడుతున్న నేపథ్యంలో అత్యవసరం అయితేనే ప్రజలు బయటకు రావాలని ఆమ్రపాలి కోరారు. డీఆర్ఎఫ్ బృందాలు సైతం రంగంలోకి దిగాయి. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అనవసరంగా ఇళ్ల నుంచి ఎవరూ బయటకు రావద్దని జీహెచ్ఎంసీ సిబ్బంది ప్రజలకి హెచ్చరికలు జారీ చేశారు.

## 100 మిలియన్ల మోడీ

**న్యూఢిల్లీ, జూలై 15 (పీపుల్స్ మోటివేషన్) :**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ క్రేజ్ నానాటికీ పెరుగుతోంది.. అటు రాజకీయాలైనా.. ఇటు సోషల్ మీడియా అయినా.. తగ్గేదేలే అంటూ మోదీ దూసుకెళ్తున్నారు. ఇప్పటికే.. ప్రపంచవ్యాప్తంగా అత్యంత ప్రజాదరణ కలిగిన నాయకుల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ టాప్ లో ఉన్నారు. ఏ దేశాధినేతకు లేనంత క్రేజ్.. భారత ప్రధానమంత్రికి నానాటికి పెరుగుతుండటం అంతర్జాతీయంగా ఆసక్తికరంగా మారింది. మూడోసారి ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన నరేంద్ర మోదీ.. అనతికాలంలోనే సోషల్ మీడియాలో మరో రికార్డును సృష్టించారు. సోషల్ మీడియా ప్లాట్‌ఫాం ఎక్స్ లో నరేంద్రమోదీ ఫాలోవర్ల సంఖ్య 100 మిలియన్లు దాటింది.. 100 మిలియన్లకు పైగా ఫాలోవర్లతో సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్‌లో అత్యధికంగా అనుసరించే ప్రపంచ నాయకుడిగా ప్రధాని నరేంద్ర మోడీ మరో మైలురాయిని నెలకొల్పారు. పీఎం మోడీ %శ% హ్యాండిల్ గత మూడు సంవత్సరాలలో సుమారు 30 మిలియన్ల వినియోగదారులు ఫాలో అవుతున్నారు.. మొత్తం మీద 100 మిలియన్ల మార్క్ దాటడం.. మామూలు విషయం కాదు..వివిధ భారతీయ రాజకీయ నాయకుల సోషల్ మీడియా ఫాలోయింగ్‌లను పోల్చినప్పుడు.. సోషల్ మీడియా ఫాలోవర్ల పరంగా %ూవీ% మోడీ ప్రత్యేకంగా నిలుస్తారు. రాహుల్ గాంధీకి 26.4 మిలియన్లు, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు 27.5 మిలియన్లు, సమాజ్‌వాదీ పార్టీ చీఫ్ అఖిలేష్ యాదవ్‌కు 19.9 మిలియన్లు, పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీకి 7.4 మిలియన్ల మంది ఫాలోవర్లు ఉన్నారు. ఆర్జేడీకి చెందిన లాలూ ప్రసాద్ యాదవ్‌కు 6.3 మిలియన్లు, తేజస్వి యాదవ్‌కు 5.2 మిలియన్ల మంది ఫాలోవర్లు ఉండగా, ఎన్సీపీ అధినేత శరద్ పవార్‌కు 2.9 మిలియన్ల మంది ఫాలోవర్లు ఉన్నారు.ప్రస్తుతం 38.1 మిలియన్ల మంది అనుచరులను కలిగి ఉన్న అమెరికా అధ్యక్షుడు జో బిడెన్, ప్రస్తుత దుబాయ్ పాలకుడు హెచ్‌హెచ్ షేక్ మహ్మద్ (11.2 మిలియన్లు), పోప్ ఫ్రాన్సిస్ (18.5 మిలియన్లు) వంటి ప్రపంచ నాయకుల కంటే ప్రధాని మోదీ చాలా ముందున్నారు.%శ%లో ప్రధాని మోడీకి ఉన్న ప్రజాదరణను చూసి, ప్రపంచ నాయకులు %ూవీ% మోడీతో సోషల్ మీడియాలో అనుసరించడానికి ఆసక్తి చూపుతున్నారు. ఎందుకంటే మోదీతో కనెక్ట్ అవ్వడం వలన.. వారి ఫాలోవర్ల సంఖ్య, వీక్షణలు, రీపోస్ట్‌లు గణనీయంగా పెరుగుతాయి. ఇటీవల ఇటలీతో పాటు ఆస్ట్రియాలో కూడా ఇదే కనిపించింది.విరాట్ కోహ్లి (64.1 మిలియన్లు), బ్రెజిలియన్ ఫుట్‌బాల్ క్రీడాకారుడు నేమార్ జూనియర్ (63.6 మిలియన్లు), అమెరికన్ బాస్కెట్‌బాల్ ప్లేయర్ లెబ్రాన్ జేమ్స్ (52.9 మిలియన్లు) ఫాలోవర్స్ వంటి యాక్టివ్ గ్లోబల్ అథ్లెట్లతో పోల్చినప్పుడు ప్రధాని మోడీకి ఎక్కువ మంది ఫాలోవర్లు ఉన్నారు. టేలర్ స్విఫ్ట్ (95.3 మిలియన్లు), లేడీ గాగా (83.1 మిలియన్లు), కిమ్ కర్దాషియాన్ (75.2 మిలియన్లు) వంటి ప్రముఖుల కంటే కూడా మోదీ ముందున్నారు.ఆసక్తికరంగా, గత మూడు సంవత్సరాలలో, %ూవీ% మోడీ %శ% హ్యాండిల్ సుమారు 30 మిలియన్ల మంది వినియోగదారుల అద్భుతమైన వృద్ధిని సాధించింది. అతని ప్రభావం యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్‌లకు కూడా విస్తరించింది.. ఇక్కడ మోదీ వరుసగా 25 మిలియన్లు, 91 మిలియన్ల మంది అనుచరులు ఉన్నారు.2009లో ప్లాట్‌ఫారమ్‌లో చేరినప్పటి నుంచి %ూవీ% మోడీ నిర్మాణాత్మక పోస్టులను స్థిరంగా పోస్ట్ చేస్తున్నారు. ఆయన చురుకైన, ఆకర్షణీయమైన పోస్టులను పోస్ట్ చేస్తారు.. ఇంకా అనేక మంది సాధారణ పౌరులను సైతం అనుసరిస్తారు. వారితో సంభాషణలు (పోస్ట్‌లు %-% రీపోస్ట్‌లు) చేస్తారు.. వారి సందేశాలకు స్పందించి రీపోస్ట్ చేస్తారు.. ఇంకా ఎవరినీ ఎప్పుడూ బ్లాక్ చేయలేదు. పెయిడ్ ప్రమోషన్‌లు లేదా బాట్‌లను ఆశ్రయించకుండా ప్రధాని మోడీ ఎల్లప్పుడూ ఈ ప్లాట్‌ఫారమ్‌ను ఉపయోగిస్తున్నారు.%శ% లో తెలివైన, ఆకర్షణీయమైన పోస్ట్‌ల మిశ్రమంతో ప్రధాని మోదీ ప్రపంచవ్యాప్తంగా మిలియన్ల మందిని ఆకర్షించారు. డిజిటల్ రంగంలో అతని పెరుగుదల అతని ప్రభావవంతమైన ఉనికిని ఈ రికార్డు నొక్కి చెబుతుంది. విభిన్న, చైతన్యవంతమైన ఫాలోవర్లతో ప్రధాని మోదీ అనుసరించే విధానం.. ఆయన ఖ్యాతిని మరింత ప్రతిబింబించేలా చేస్తోంది.

### ట్రంప్ పై కాల్పుల ఘటనను పట్టించుకోని టైమ్ స్క్వేర్..

అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పై తుపాకీ కాల్పుల దాడి ఘటన ప్రపంచ వ్యాప్తంగా కలకలం రేపుతున్నది. రిపబ్లికన్ పార్టీ తరపున మరోసారి ప్రెసిడెంట్ రేస్ లో ఉన్న ఆయన ఇవాళ పెన్సిల్వేనియాలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తుండగా ఆయనపై ఓ దుండగుడు కాల్పులు జరిపిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో బుల్లెట్ ట్రంప్ చెవిని గాయపరుస్తూ దూసుకుపోయింది. తృటిలో ప్రణాపాయం నుంచి ట్రంప్ తప్పించుకోగలిగారు. ఈ కాల్పులకు సంబంధించిన వార్త క్షణాల్లో ప్రపంచ వ్యాప్తంగా సంచలనంగా మారింది. అయితే న్యూయార్క్‌లోని టైమ్ స్క్వేర్ లో మాత్రం ఈ వార్త ప్రసారం కాలేదట. ట్రంప్ పై కాల్పులు జరిగితే టైమ్ స్క్వేర్ లో ఈ కాల్పులకు సంబంధించి సింగిల్ వీడియో ప్రసారం చేయలేదని అమెరికా ఫ్రంట్‌లైన్ డాక్టర్స్ వ్యవస్థాపక అధ్యక్షురాలు డా. సిమోన్ గోల్డ్ సంచలన ట్వీట్ చేశారు. ట్రంప్ పై దాడి జరిగినప్పుడు నేను టైమ్స్ స్క్వేర్ మధ్యలో ఉన్నాను. ట్రంప్‌పై కాల్పులు జరిగినట్లు ఒక్క వీడియో కూడా మానిటర్ లలో ప్రదర్శించబడలేదు.సెన్సార్‌షిప్, ప్రచారం లోతు తనను ఆశ్చర్యపరుస్తుంది అని పోస్టులో రాసుకొచ్చారు. అయితే ట్రంప్ పై దాడి ఘటనను ప్రపంచ దేశాదినేతలు స్పందిస్తుంటే ప్రముఖమైన టైమ్ స్క్వేర్ పట్టించుకోలేదంటూ సిమోన్ గోల్డ్ చేసిన వ్యాఖ్యలు సంచలనంగా మారాయి. ఈ పోస్టుపై నెటిజన్లు స్పందిస్తూ చాలా మంది అమెరికన్లు తమ మీడియా చైనా, ఉత్తర కొరియా మొదలైన వాటి కంటే భిన్నంగా లేదని గ్రహించలేకపోయారని కామెంట్ చేస్తున్నారు.

## ప్రజా పాలనలో మహిళలకు ఇదేనా గౌరవం..?

**ప్రొటోకాల్?పాటించడంలో అధికారులు విఫలం**
**ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆగ్రహం**
**బోనాల పండుగ చెక్కుల పంపిణీ రసాభాస**



**మహేశ్వరం, జూలై 15 (పీపుల్స్ మోటివేషన్) :**

మహేశ్వరం నియోజకవర్గం, ఆర్కే పురం డివిజన్ ఖిల్లా మైసమ్మ దేవాలయంలో బోనాల పండుగ చెక్కుల పంపిణీ రసాభాసగా జరిగింది. ప్రొటోకాల్ ఉల్లంఘించి ఓడిపోయిన కాంగ్రెస్ నాయకుడితో చెక్కులు పంపిణీ చేయించడంపై మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే సబితా రెడ్డి తీవ్ర ఆగ్రహం. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి చేపట్టే ఏ కార్యక్రమమైనా పార్టీ పరంగా చేస్తాం.. ఓడిపోయిన వ్యక్తుల చేతనే కార్యక్రమాలను నిర్వహిస్తామని ఒక చట్టం తీసుకొస్తే తమకేమీ ఇబ్బంది లేదని ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. గెలిచిన వ్యక్తులు అంటే గౌరవం లేకుండా రాజకీయ ఎజెండాగానే పాలన నడిపిస్తున్నారని రేవంత్ రెడ్డిపై మండిపడ్డారు. రాష్ట్రంలో అత్యాచారాలు, దోపిడీలు చేస్తుంటే ఈ ప్రభుత్వం కళ్లు మూసుకొని పాలన కొనసాగిస్తుందని విమర్శించారు. నిరుద్యోగులంతా రోడ్డుపైకి వచ్చి ధర్నాలు చేస్తుంటే ఈ ప్రభుత్వానికి కనపడటం లేదని ప్రశ్నించారు. ప్రజా ప్రతినిధులను గౌరవించే సంస్కృతిని ఈ ప్రభుత్వం మర్చిపోతుందని, స్పీకర్ ఈ వ్యవస్థను గాడిలో పెట్టాలని విజ్ఞప్తి చేశారు.

## పనుల్లో జాప్యం జరగొద్దు

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**




**హైదరాబాద్, జూలై 15, (పీపుల్స్ మోటివేషన్) :**

పంచాయతీ రాజ్ శాఖ పరిధిలో కొనసాగుతున్న పనుల ప్రగతిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సచివాలయంలో ఉన్నతాధికారులతో సమీక్షించారు. జిల్లాల్లో జరుగుతున్న పనులకు సంబంధించి అధికారులకు పలు సూచనలు చేశారు. సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు దామోదర రాజనర్సింహా, సీతక్క, కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ తీన్మార్?మల్లన్న, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, పంచాయతీ రాజ్?శాఖ అధికారులు పాల్గొన్నారు.

## మెట్రో ప్రాజెక్టులో కదలికలు

**విశాఖపట్టణం, జూలై 15 (పీపుల్స్ మోటివేషన్) :**

విశాఖవాసులకు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత శుభవార్త అందించింది. ఇటీవల విశాఖలో పర్యటించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.. విశాఖ మెట్రో రైలు ప్రాజెక్టుకు సంబంధించి అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ నేపథ్యంలోనే విశాఖ మెట్రో రైలు ప్రాజెక్టులో కొంత కదలిక వచ్చింది. విశాఖ నగరాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు నడుం బిగించింది. ఈ క్రమంలోనే విశాఖ పర్యటనలో మెట్రో రైలు ప్రాజెక్టుకు సంబంధించి గతంలో నిర్ణయించిన డిజైన్లకు అధికారులు కొన్ని మార్పులు చేయనున్నారు. విశాఖలో ఎన్‌హెచ్‌ఏఐ నిర్మించే ఫ్లై ఓవర్ బ్రిడ్జిల ఆధారంగా మెట్రో డిజైన్లు ఉండేలా చర్యలు చేపట్టనున్నారు. ఈ క్రమంలోనే ఎన్‌హెచ్‌ఏఐతో సమన్వయం చేసుకును ముందుకు వెళ్లేందుకు వీలుగా అధికారులు ప్రణాళికలు చేస్తున్నారు.విశాఖ మెట్రో రైలు ప్రాజెక్టుకు సంబంధించి సీఎం చంద్రబాబు పర్యటన అనంతరం కదలిక వచ్చింది. మెట్రో రైలుకు సంబంధించి సమగ్ర ప్రాజెక్టు నివేదిక –డీపీఆర్‌లోనూ కొన్ని మార్పులు చేసే అవకాశం ఉన్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. ఉత్తరాంధ్ర ప్రాంతంలో ఉన్న ప్రాజెక్టులపై సమీక్ష నిర్వహించిన సీఎం చంద్రబాబు.. మెట్రో పనుల్ని ముందుకు తీసుకువెళ్లాలన్న తన ఆలోచనలను ఏపీ మెట్రోరైలు కార్పొరేషన్ ఎండీ యూజేఎం రావుకు తెలిపారు.ఇక నగరంలో ట్రాఫిక్‌ను తగ్గించేందుకు పలుచోట్ల ఫ్లైఓవర్ల నిర్మాణానికి ఎన్‌హెచ్‌ఏఐ ఇప్పటికే ప్రతిపాదనలు సిద్ధం చేసింది. వాటిని నిర్మించిన తర్వాత మెట్రో నిర్మిస్తే ఇబ్బందులు తలెత్తవచ్చన్న అభిప్రాయాన్ని అధికారులు వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలోనే ఎన్‌హెచ్‌ఏఐకి, మెట్రో రైలుకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్మాణాలు చేపట్టాలని అధికారుల సమీక్షలో ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ప్రస్తుతం విశాఖలో 12 ఫ్లై ఓవర్లు నిర్మించేందుకు ఎన్‌హెచ్‌ఏఐ డీపీఆర్ సిద్ధం చేసింది. ఈ నేపథ్యంలోనే కొన్ని ప్రాంతాల్లో పిల్లర్ల చుట్టుకొలత పెంచడం, కొన్ని అదనంగా నిర్మించడం, వంతెనల పొడవు, వెడల్పుల్లోనూ కొన్ని మార్పులు చేయనున్నారు. అయితే అధికారుల సమావేశం తర్వాత త్వరలోనే వాటిపై స్పష్టత వచ్చే అవకాశాలు ఉన్నాయి.2017 లోనే అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం విశాఖ మెట్రో రైలు ప్రాజెక్టుకు ప్రీబిడ్ సమావేశాన్ని నిర్వహించింది. 2018 లోనే అర్హత కలిగిన 5 సంస్థలు మెట్రో రైలు నిర్మాణానికి ఆసక్తి చూపాయి. ఎస్సెల్ ఇన్‌ఫ్రా కన్సార్టియం ఫైనాన్షియల్ అనే సంస్థ బిడ్ దాఖలు చేయగా.. ప్రాజెక్టు పట్టాలెక్కే సమయానికి ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికలు రావడం.. అప్పుడు చంద్రబాబు ఓడిపోవడంతో అది అక్కడే ఆగిపోయింది. తర్వాత 2019లో అధికారంలోకి వచ్చిన వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి.. అంతకుముందు పిలిచిన టెండర్లతో పాటు డీపీఆర్‌ను రద్దు చేసి మళ్లీ కొత్తగా మొదలు పెట్టారు. తెలుగుదేశం ప్రభుత్వంలో 46 కిలోమీటర్లతో మొదట దశ మెట్రో రైలు ప్రాజెక్టు పూర్తిచేయాలని నిర్ణయించగా.. తర్వాత వైసీపీ సర్కార్ దాన్ని అనకాపల్లి నుంచి భోగాపురం వరకు 140.13 కిలోమీటర్లకు పెంచింది.

## సుప్రీంకోర్టును ఆశ్రయించిన కేసీఆర్..ఎందుకంటే.?

**హైదరాబాద్, జూలై 15 (పీపుల్స్ మోటివేషన్) :**


తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. తెలంగాణ ప్రభుత్వం నియమించిన విద్యుత్ కమిషన్‌ను రద్దు చేయాలని సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. విద్యుత్ కమిషన్‌ను రద్దు చేయాలని గతంలో కేసీఆర్ దాఖలు చేసిన పిటిషన్‌నుతెలంగాణ హైకోర్టు తిరస్కరించిన విషయం తెలిసిందే. తెలంగాణ హైకోర్టు తీర్పును సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. రేపు సీజేఐ చంద్రచూడ్ ధర్మాసనం ముందు కేసు విచారణ జరగనున్నది. కాగా. తెలంగాణలో జరిగిన విద్యుత్తు ఒప్పందాలపై జస్టిస్ ఎల్. నరసింహారెడ్డి నేతృత్వంలో ప్రభుత్వం కమిషన్ నియమించిన సంగతి తెలిసిందే. అయితే ఈ కమిషన్ మాజీ సీఎం కేసీఆర్‌కు రెండోసార్లు నోటీసులు పంపించింది. విద్యుత్ కొనుగోలు ఒప్పందంలో కేసీఆర్ పాత్రపై కమిషన్ వివరణ కోరింది. తనను విచారణకు పిలవకూడదంటూ కేసీఆర్ తెలంగాణ హై కోర్టును ఆశ్రయించారు. అయితే గులాబీ బాస్‌కు న్యాయస్థానంలో చుక్కెదురైంది. కేసీఆర్ పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేయడంతో సుప్రీంకోర్టును ఆశ్రయించినట్లు సమాచారం.

## మరో రెండు రోజులు వానలే... వానలు

**హైదరాబాద్, జూలై 15 (పీపుల్స్ మోటివేషన్) :**

నైరుతి రుతుపవనాల కారణంగా ఇప్పటికే రెండు తెలుగు రాష్ట్రాల్లో జోరు వానలు కురుస్తున్నాయి. నేటి నుంచి ఐదు రోజుల పాటు తెలుగురాష్ట్రాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. నైరుతి రుతుపవనాలు బలపడటానికి తోడు.. అల్ప పీడన ప్రభావంతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని చెప్పారు. ఈ వర్షాలు ఈ రోజు నుంచి ఐదు రోజుల పాటు అంటే జులై 18 వరకు ఈ వర్షాలు పలు జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని కొన్ని జిల్లాలకు వర్ష సూచన చేసింది.ఆంధ్రప్రదేశ్‌లో నైరుతి రుతుపవనాలకు తోడు ఆవర్తనం ప్రభావంతో వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం చెప్పింది. ఏపీకి భారీ వర్షసూచన చేసింది వాతావరణశాఖ. రాష్ట్రంలో అల్లూరి సీతరామరాజు, ఎన్టీఆర్, కృష్ణ, ఏలూరు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ ను అమరావతి వాతావరణ శాఖ జారీ చేసింది. ఇక ఏపీలో మిగిలిన జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. నేడు, రేపు కోస్తా జిల్లాల్లో భారీవర్షాలు కురిసే అవకాశం ఉండగా.. అలాగే, రాయలసీమలో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది. పిడుగులతో కూడిన భారీ వర్షాలు పడే అవకాశం ఉన్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గంటకు 30-40 కి.మీ వేగంతో ఈదురు గాలులు వీస్తాయని తెలిపింది. భారీ వర్షాల నేపథ్యంలో మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని హెచ్చరించింది. రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ విపత్తుల నిర్వహణ సంస్థ సూచించింది.తెలంగాణలో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. తెలంగాణ రాష్ట్రంలో ప్రధానంగా పశ్చిమ, నైరుతి దిశల నుండి ఎక్కువ స్థాయిలో గాలులు వీచే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో కొత్తగూడెం, ఖమ్మం, సూర్యపేట, మహబూబాబాద్ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేయగా.. మిగిలిన జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. బలమైన నైరుతి రుతుపవనాలకు తోడు.. సముద్ర మట్టానికి 3.1కి.మీ. నుంచి 7.6 కి.మీ. మధ్యలో ఆవర్తనం కొనసాగుతుందని వాతావరణశాఖ చెప్పింది. రాష్ట్రంలో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని.. పలుచోట్ల ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది.

## లండన్‌లో ఘనంగా టాక్ బోనాల జాతర



తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ యునైటెడ్ కింగ్డమ్ (టాక్) ఆధ్వర్యంలో లండన్‌లో బోనాల జాతరను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు యుకే నలుమూలల నుండి సుమారు 1000కి పైగా ప్రవాస కుటుంబ సభ్యులు హాజరయ్యారు.టాక్ అధ్యక్షుడు రత్నాకర్ కడుదుల, ఉపాధ్యక్షురాలు శ్రీమతి శుష్మణ రెడ్డి అధ్యక్షతన ప్రారంభమైన వేడుకలకు, వ్యాఖ్యాతగా ఉపాధ్యక్షులు సత్య మూర్తి చిలుముల వ్యవహరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హౌంస్లో నగర డిప్యూటీ మేయర్ ముహమ్మద్ షకీల్ అక్రమ్ పాల్గొన్నారు. లండన్‌లో స్వదేశంలో జరుపుకున్నట్టు సాంప్రదాయ బద్దంగా బోనాల జాతర ప్రారంభానికి ముందు పూజలు నిర్వహించి, తొట్టెల ఊరేగింపు చేశారు. ఈ బోనాల జాతరలో పోతురాజుల ఆటలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. లండన్‌కి ఉన్నత చదువులకోసం వచ్చిన ప్రవాస తెలంగాణ విద్యార్థి అక్షయ్ మల్చేలం వారి వంశ వృత్తిని మర్చిపోకుండా పోతురాజు వేషం ధరించి మన తెలంగాణ సంస్కృతి కోసం బోనాలు ఊరేగింపులో పాల్గొని వేడుకలకు సరికొత్త శోభను తీసుకొచ్చాడు. పోతురాజు విన్యాసాలను ప్రవాసులే కాక హాజరైన ముఖ్య అతిథులు సైతం ప్రసంశించారు. హౌంస్లో నగర డిప్యూటీ మేయర్ ముహమ్మద్ షకీల్ అక్రమ్ మాట్లాడుతూ.. యూకేలో నివసిస్తున్న తెలంగాణ ఎన్నారైలు అంతా సమాజ సేవలో ఎంతో క్రియాశీలకంగా పాల్గొంటారని, వీరి స్ఫూర్తి చాలా గొప్పదని తెలిపారు. విదేశాల్లో ఉన్నపటికీ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను ప్రపంచానికి చాటి చెబుతున్న తీరు చాలా గొప్పగా ఉందని, టాక్ సంస్థ చేస్తున్న కార్యక్రమాలు ఎందరికో స్ఫూర్తినిస్తున్నాయని ప్రశంసించారు.

# ఢిల్లీలో తెలంగాణ సంబరాలు










**న్యూఢిల్లీ, జూలై 15 (పీపుల్స్ మోటివేషన్) :**
ప్రతి సంవత్సరం ఆనవాయితీగా శ్రీ సింహవాణి మహంకాళి టెంపుల్ లాల్ దర్వాజా వారు ఈ సంబరాలను జరుపుతూ వస్తున్నారు ఈ కార్యక్రమంలో తెలంగాణ నుండి శ్రీ విఘ్నేశ్వర ఆర్ట్స్ అకాడమీ వారి కళాకారులు పలు సాంస్కృతి కార్యక్రమాల్లోవారి కళాకారులు పలు సంస్కృతి కార్యక్రమా లను ప్రదర్శించారు ఈ అకాడమీ ఫౌండర్ మరియు డైరెక్టర్ అయిన గణేష్ మాస్టర్ గారు మరియు అసిస్టెంట్ మాస్టర్ లక్ష్మణ్ వారి విద్యార్థి విద్యార్థులచే నిర్వహించిన కళారూపాలు ప్రేక్షకులను మరిమరిపించాయి క్లాసికల్ డాన్స్ ముఖ్యంగా క్లాసికల్ ప్లేట్ డాన్స్ చిన్నారి విష్ణువర్ధని ప్లేట్ డాన్స్ తో ప్రేక్షకులను ఎంతగానో అలరించింది ఈ కార్యక్రమంలో చిన్నారులు సాయివర్ష దీక్షిత అక్షయ భార్గవి శ్రీలత ఉత్ప్రేక్ష నిత్య శ్రీ ఈ విద్యార్థులు వారి నృత్యాలతో అలరించారు.

# రైతు సదస్సును జయప్రదం చేయండి

**సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు ముద్దమల్ల భార్గవ్**

**మంచిర్యాల,జూలై.15 (పీపుల్స్ మోటివేషన్) :**

ఈనెల 21న గోదావరిఖని సింగరేణి కమ్యూనిటీ హాల్లో జరగబోయే రైతు సదస్సును జయప్రదం చేయాలని సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు ముద్దమల్ల భార్గవ్ పిలుపునిచ్చారు. సోమవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలో సమతా సైనిక దళ్ రాష్ట్ర కమిటీ నాయకులతో కలిసి రైతు సదస్సుకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముద్దమల్ల భార్గవ్ మాట్లాడుతూ..... ప్రజలందరికి పట్టెడు అన్నం పెట్టే రైతన్నలు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతూ ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన చెందారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల సమస్యలు పరిష్కరించకుండా, గిట్టుబాటు ధర కల్పించకుండా కాలయాపన చేస్తూ రైతులను ఇబ్బందుల గురి చేస్తున్నారని ఆరోపించారు.. రైతు సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ఈ రైతు సదస్సుకు ప్రొఫెసర్ హరగోపాల్, ప్రొఫెసర్ కోదండరాం, ప్రొఫెసర్ కాసిం, భారత్ బచావో నాయకులు గాదె ఇన్నారెడ్డి, డాక్టర్ గోపీనాథన్, తిరుపతయ్య, ఐఎఫ్టీయూసీ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్, హెచ్ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు రియాజ్



అహ్మద్ లతో పాటు పలువురు ప్రజాసంఘాల నాయకులు ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారని తెలిపారు. కనుక పెద్దపల్లి జిల్లాలోని రైతులు కార్మికులు కర్షకులు విద్యార్థులు ఉద్యోగులు మేధావులు బుద్ధి జీవులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని సదస్సును విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్, దుర్గా సిద్ధార్థ రామ్మూర్తి, దుర్గం కుమార్, చంద్రగిరి శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# లక్షతో పాటు తులం బంగారం అన్న కాంగ్రెస్ హామీని నెరవేర్చాలి

**మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి**



**నిజామాబాద్, జులై 15 (పీపుల్స్ మోటివేషన్) :**

నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం మొన్నటి ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అన్ని నెరవేర్చాలని మాజీ మంత్రి,ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.భీంగల్ మండల కేంద్రంలోని బంజారా భవన్ లో ఏర్పాటు చేసిన భీంగల్ మండలానికి చెందిన 136 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ,షాది ముబారక్ చెక్ ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ..మొన్నటి ఎన్నికల ప్రచారంలో పిసిసి అధ్యక్షులు,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అలవి కానీ హామీలు ఇచ్చారు అని ఎమ్మెల్యే అన్నారు.కేసీఆర్ ఉంటే ఈ నెల లక్ష...వచ్చే నెల మెమొస్తే లక్ష తో పాటు తులం బంగారం ఇస్తాం అని అన్నారు..ప్రభుత్వం ఏర్పడి ఏడు నెలలు కావస్తోంది..లక్ష తో పాటు తులం బంగారం హామీ నెరవేర్చాలని ఈ ప్రభుత్వాన్ని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. కేసీఆర్ ముఖ్యమంత్రి గా ఉన్నప్పుడు పేదింటి ఆడబిడ్డ పెళ్లి కి కష్టం కాకూడదు అని కళ్యాణ లక్ష్మీ,షాది ముబారక్ పథకాన్ని ప్రారంభించి గత పది ఏండ్లుగా పెళ్ళైన ఆడబిడ్డకు ఆర్థిక సహాయం చేసారని..ఈ ప్రభుత్వం మొన్నటి ఎన్నికల్లో కేసీఆర్ ఇచ్చిన లక్ష కు అదనంగా తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చారు..ప్రభుత్వం ఏర్పడి 7 నెలలు దాటింది.ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి ఇప్పటి వరకు ఈ ప్రభుత్వం ఇచ్చిన కళ్యాణ లక్ష్మీ ,షాది ముబారక్ చెక్ లు పొందిన లబ్ధిదారులకు తులం బంగారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల, జూలై 15 (పీపుల్స్ మోటివేషన్) :**

పర్యావరణ పరిరక్షణ, వాతావరణ సమతుల్యతను కాపాడటం ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం ఆవరణలో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సబావత్ మోతిలాల్, సింగరేణి సంస్థ శ్రీరాంపూర్ ఏరియా జిఎం సంజీవరెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, విద్యార్థినీ విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జీవరాశి మనుగడ,పర్యావరణ పరిరక్షణ,వాతావరణ సమత్యులతను కాపాడటం లలో మొక్కలు ప్రధాన పాత్ర పోషిస్తారని,భావితరాలకు కాలుష్యం లేని స్వచ్ఛమైన సహాయ వాయువు అందించాలని మొక్కలు నాటి సురక్షించడం ప్రతి ఒక్కరికి బాధ్యతగా తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వం ఆదేశాల మేరకు మన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖకు 20 లక్షలు,సింగరేణి సంస్థ 7 లక్షలు,అటవీ శాఖకు 9 లక్షలు,మున్సిపాలిటీలకు 7.50 లక్షలు,ఇతర శాఖలకు 1 లక్ష మొక్కలు నాటడం లక్ష్యంగా నిర్దేశించడం జరిగిందని,ఆయా శాఖల వారీగా కేటాయించిన లక్ష్యాలను పూర్తి స్థాయిలో సాధించాలని తెలిపారు.ఇండ్లలో సైతం మొక్కలు నాటి సురక్షించలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు,విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# ఉత్కూర్ చౌరస్తాకు..డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పేరు పెట్టాలి

**మంచిర్యాల/లక్షెట్టిపేట, జూలై 15 (పీపుల్స్ మోటివేషన్) :**



పట్టణంలో ఉత్కూర్ లో గల చౌరస్తాకు రాజ్యాంగ రచయిత,భారత రత్న,డా. బాబా సాహెబ్ అంబేద్కర్ చౌక్ గా పేరు పెట్టాలని అంబేద్కర్ యువజన సంఘం పట్టణ అధ్యక్షుడు తొగరు రాజు అన్నారు.సోమవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో అంబేద్కర్ యువజన సంఘం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ నల్మాసు కాంతయ్యకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. ప్రజలంతా నిత్యం అంబేద్కర్ చౌక్ గా పిలుచుకుంటున్న చౌరస్తాకు అంబేద్కర్ పేరు పెడితే బాగుంటుందన్నారు. ఆధునిక భారత నిర్మాణానికి పునాదులు వేసిన మహనీయుల పేర్లు పెట్టడం అంటే వారి ఆశయాలను ముందుకు తీసుకు వెళ్లడమే నన్నారు. మున్సిపల్ చైర్మన్ సానుకూలంగా స్పందించడం చాలా మంచి శుభ పరిణామమన్నారు.వచ్చే కౌన్సిల్ సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకుంటాం నల్మాస్ కాంతయ్య మున్సిపల్ చైర్మన్ వచ్చే మున్సిపల్ సమావేశాల్లో భారతరత్న, బాబా సాహెబ్ అంబేద్కర్ పేరు పెట్టడానికి మున్సిపల్ సామావేశంలో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు.బాబా సాహెబ్ భారత ప్రజలందరికి దైవ సామానుడని,అయన బాటలోనే తాము ప్రజా సేవ చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దమ్మ నారాయణ,మాలెం చిన్నన్న, మండల ప్రధాన కార్యదర్శి భైరం రవి,మండల ఉపాధ్యక్షుడు భైరం లింగన్న, పట్టణ ప్రధాన కార్యదర్శి అల్లంపల్లి రమేష్, అలుగునూరి నరేష్, చాతరాజు రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ ఆధ్వర్యంలో యువ నైపుణ్య దినోత్సవం"



**నిజామాబాద్, జులై 15 (పీపుల్స్ మోటివేషన్) :**

లయన్స్ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ నవనాతపురం ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పడగల్ గ్రామంలో గ్రామంలో ప్రపంచ "యువ నైపుణ్య దినోత్సవం" సందర్భంగా వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగింది. సుమారు వందమంది విద్యార్థుల్ను రెండు గ్రూపులుగా పాల్గొనడం జరిగింది. ఈరోజుల్లో కేలం చదువు మీదే కాకుండా అదనంగా నైపుణ్యం సంపాదించుకోవాలని లయన్స్ క్లబ్ అధ్యక్షులు చెరుకు పృథ్వీరాజ్ ప్రధానోపాధ్యాయులు రామ్ చందర్ చెప్పారు. ఈ పోటీలలో రెండు విభాగం గాలుగా ప్రథమ ద్వితీయ తృతీయుమతులుగా నగదు బహుమతి, సర్టిఫికెట్, జ్ఞాపిక అందజేయడం జరిగింది .పి జలంధర్ సార్ వ్యాఖ్యతగా వ్యవహరించి కార్యక్రమాన్ని నడిపించారు ఈ కార్యక్రమంలో కోశాధికారి నారాయణ గౌడ్, ప్రాజెక్ట్ చైర్మన్ అంబాల తిరుపతి, కో ప్రాజెక్ట్ చైర్మన్ చావ్లా మిగతా ఉపాధ్యాయ బృందం పాల్గొనడం జరిగింది.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

# టీటీడీ సేవల్లో పారదర్శకత

**తిరుమల, జూలై 15 (పీపుల్స్ మోటివేషన్) :**

శ్రీవారి దర్శనంతో పాటు వసతి సేవల్లో మరింత పారదర్శకత తీసుకొచ్చేందుకు టీటీడీ సిద్ధమైంది. దళారుల ప్రమేయం లేకుండా, మరింత పారదర్శకంగా నేరుగా అందించేందుకు చర్యలు తీసుకుంది. ఈ మేరకు కీలక నిర్ణయం తీసుకుంది. భక్తులకు ఆఫ్‌లైన్ (కౌంటర్ సేవలు) మరియు ఆన్‌లైన్ (వెబ్ పోర్టల్) రెండింటిలోనూ అందించే సేవలను అనేక మంది మధ్యవర్తులు భక్తులను మోసం చేసి, భారీ మొత్తంలో డబ్బులు వసూలు చేసినట్లు టీటీడీ గుర్తించింది. గత ఏడాది కాలంగా ఆన్‌లైన్ లో (రూ.300/- ప్రత్యేక ప్రవేశ దర్శనం, డిప్, వసతి, ఆర్జిత సేవాలు, వర్చువల్ సేవలు మొదలైనవి) మరియు ఆఫ్‌లైన్ లో (ఎస్ ఎస్ డి టోకెన్లు, వసతి) తదితర సేవల బుకింగ్‌లపై ఇటీవల టీటీడీ విచారణ జరిపింది. ఇందులో ఒకే మొబైల్ నంబర్, మెయిల్ ఐడీలు ఉపయోగించి మధ్యవర్తులు బల్క్ బుకింగ్ పొందినట్లు విచారణలో తేలింది. ఈ ఏడాది తిరుమలలో కరెంట్ బుకింగ్‌లో ఒకే మొబైల్ నంబర్‌తో 110 గదులు, 124 బుకింగ్స్ సంబంధించి 12కు పైగా గదులు పొందినట్లు అధికారుల విచారణలో నిర్ధారణ అయింది. అదేవిధంగా ఆన్‌లైన్ బుకింగ్‌లో ఒకే మొబైల్ నంబర్‌ను ఉపయోగించి 807 వసతి బుకింగ్‌లు, ఒకే ఇమెయిల్ ఐడిని ఉపయోగించి 926 వసతి బుకింగ్‌లు చేసినట్లు తేలిందిఒకే మొబైల్ నంబర్‌ని ఉపయోగించి ఒక సంవత్సరంలో 1,279 డిప్ రిజిస్ట్రేషన్‌లు, ఒకే మెయిల్ ఐడిని ఉపయోగించి ఒక సంవత్సరంలో 48 డిప్ రిజిస్ట్రేషన్‌లు, ఒకే ఐడి ప్రూఫ్‌ని ఉపయోగించి 14 ఎస్ ఎస్ డి సర్వ సర్వదర్శనం టోకెన్‌లు పొందినట్లు టీటీడీ విచారణలో గుర్తించారు. విచారణలో కీలక అంశాలు వెలుగు చూడటంతో టీటీడీ కీలక నిర్ణయం తీసుకుంది. భక్తులకు మధ్యవర్తుల ప్రమేయం లేకుండా అందిస్తున్న సేవలలో పారదర్శకతను మరింతగా పెంచేందుకు సిద్ధమైంది. ఈ సేవలను మరింత మెరుగుపరిచి ఆఫ్‌లైన్‌లో మరియు ఆన్‌లైన్‌లో టికెట్లు పొందే దళారులు మరియు మధ్యవర్తులపై చర్యలు చేపట్టింది. ఇందులో బల్క్ బుకింగ్‌లకు ఉపయోగించే మొబైల్ నంబర్‌లు, మెయిల్‌లు మరియు ఐడి ప్రూఫ్‌లను టీటీడీ రద్దు చేసింది. ఫేక్ మొబైల్ నెంబర్లు, మెయిల్ ఐడిలు, ఐడి ప్రూఫ్ లు ఉపయోగించి ఇప్పటికే బుక్ చేసిన సేవలను ఉపయోగించడానికి అనుమతించబడవు. బుకింగ్ రద్దు అయినట్లు రిజిస్టర్డ్ మొబైల్ నంబర్‌కు తెలియజేయబడుతుంది. నిజమైన యాత్రికులు ఫేషియల్ రికగ్నిషన్ సిస్టమ్‌ను ఉపయోగించి మధ్యవర్తి లేకుండా సేవను నేరుగా పొందేలా టీటీడీ కార్యాచరణ రూపొందిస్తుంది. దళారులు ఫేక్ మొబైల్, మెయిల్, ఐడి ప్రూఫ్‌లను ఉపయోగించి చేసిన బుకింగ్‌లపై కఠినమైన ఆంక్షలు విధించారు. సరైన ధృవీకరణ కోసం ఆధార్ సేవలను ఉపయోగించేలా కూడా ప్రయత్నాలు చేపడుతున్నట్లు తిరుమల తిరుపతి దేవస్థానం ఓ ప్రకటనలో తెలిపింది.

# జీపీఎస్‌పై ఉద్యోగుల ఆగ్రహం

**విజయవాడ, జూలై 15 (పీపుల్స్ మోటివేషన్) :**

ఏపీ ప్రభుత్వ ఉద్యోగులకు ఊహించని షాక్ తగిలింది. జీపీఎస్ అమలుకు తాజాగా గెజిట్ నోటిఫికేషన్ విడుదలైంది. దీంతో ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ఉద్యోగులు, ఉపాధ్యాయులకు సంబంధించిన గ్యారెంటీ పెన్షన్ సిస్టమ్ (జీపీఎస్) అమలపై రాష్ట్ర ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. అయితే దీనిపఉద్యోగులు, ఉపాధ్యాయ సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. సీపీఎస్, జీపీఎస్‌ను సమీక్షించి ఆమోదయోగ్యమైన పరిష్కారం చేస్తామని టీడీపీ మ్యానిఫెస్టోలో పేర్కొన్న చంద్రబాబు, అధికార బాధ్యలు చేపట్టిన నెలకే గెజిట్ విడుదల చేయడమేంటనీ ప్రశ్నిస్తున్నాయి.

**2023 అక్టోబర్ 20 నుంచే అమలులోకి..**

కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సీపీఎస్)లో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులను ఆంధ్రప్రదేశ్ గ్యారెంటీ పెన్షన్ సిస్టమ్ (ఏపీజీపీఎస్)లోకి తీసుకొస్తూ రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం రాత్రి గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. 2023 అక్టోబర్ 20 నుంచే జీపీఎస్ అమలులోకి వస్తుందని గెజిట్‌లో పేర్కొంది. జీపీఎస్ చట్టం-2023లోని చాప్టర్ 1లోని సెక్షన్ 1, సబ్ సెక్షన్ (3) ప్రకారం ఈ గెజిట్ విడుదల చేసినట్లు పేర్కొంది. ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్ఎస్ రావత్ పేరు మీదుగా గెజిట్ విడుదల అయింది. జీపీఎస్‌కి సంబంధించి ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు అధికార బాధ్యతలు తీసుకున్న జూన్ 12నే జీవో నెంబర్ 54ను విడుదల చేశారు. అయితే ఈ జీవోను బయటికి రాలేదు. శుక్రవారం విడుదల చేసిన గెజిట్‌లో జూన్ 12వ తేదీనే జీవో నెంబర్ 54 విడుదల చేశామని పేర్కొన్నారు. 2019 ఎన్నికల్లో వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి సీపీఎస్‌ను రద్దు చేస్తానని ఉద్యోగులు, ఉపాధ్యాయులకు హామీ ఇచ్చారు. కానీ సీపీఎస్‌ను రద్దు చేయలేదు. దీంతో సీపీఎస్ రద్దు చేయాలని, పాత పెన్షన్ స్కీమ్ (ఓపీఎస్) అమలు చేయాలని ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు పోరాటానికి సిద్ధమయ్యాయి. 2022 ఫిబ్రవరి 3న విజయవాడలో ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నేతృత్వంలో ఉద్యోగ, ఉపాధ్యాయులు కదం తొక్కారు. భారీగా హాజరైన ఉద్యోగ, ఉపాధ్యాయలతో విజయవాడలో ప్రభంజనం సృష్టించారు. దీంతో దిగొచ్చిన ఏపి ప్రభుత్వం సీపీఎస్‌పై కమిటీ వేసేందుకు సిద్ధపడింది. ఈ క్రమంలోనే ఉద్యోగులు, ఉపాధ్యాయల మధ్య విభజనకు కూడా ప్రభుత్వం పూనుకుంది. దీంతో ప్రభుత్వంపై ఉద్యోగ, ఉపాధ్యాయులు కన్నెర్ర చేశారు. ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయుల ఆందోళనకు దిగొచ్చిన ప్రభుత్వం 2022 ఏప్రిల్ 25న కమిటీ వేసింది. ఈ కమిటీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో పాటు మంత్రులు బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి, బొత్స సత్యనారాయణ, ఆదితమూలపు సురేష్, ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణా రెడ్డి సభ్యులుగా ఉన్నారు. ఈ కమిటీ ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలతో చర్చలు జరిపింది. అనంతరం ప్రభుత్వానికి కొన్ని ప్రతిపాదనలు సూచిస్తూ నివేదిక ఇచ్చింది. దానికనుగుణంగా సీపీఎస్ స్థానంలో జీపీఎస్ తీసుకొచ్చింది. దీన్ని ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు తీవ్రంగా వ్యతిరేకించాయి. రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపట్టాయి. అయితే ఇటీవలే జరిగిన (2024 మే 13న) ఎన్నికల మ్యానిఫెస్టోలో టీడీపీ అధినేతగా చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలకు హామీ ఇచ్చారు. ప్రజాగళం పేరుతో విడుదల చేసిన టీడీపీ, జనసేన పార్టీల ఉమ్మడి మ్యానిఫెస్టోలో కూడా సీపీఎస్, జీపీఎస్‌పై పునఃసమీక్షించి ఆమోదయోగ్యమైన పరిష్కారం చూపుతామని పేర్కొన్నారు. కానీ ఇప్పటివరకు ఎటువంటి పునఃసమీక్ష చేయలేదు. ఇదే సమయంలో జీపీఎస్ అమలుపై అధికార బాధ్యతలు చేపట్టిన రోజే (జూన్ 12న) జీవో నెంబర్ 54 తీసుకొచ్చారు. సరిగ్గా నెల రోజుల తరువాత శుక్రవారం రాత్రి (జులై 12న) గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేశారు. దీనిపై ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల మండిపడుతున్నాయి. అయితే ఈ గెజిట్ పై ప్రభుత్వంలోని పెద్దలు స్పందించాల్సి ఉంది!

**రద్దు చేయాల్సిందేః యూటీఎఫ్ నేతలు డిమాండ్..**

జీపీఎస్ అమలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన గెజిట్ నోటిఫికేషన్ దుర్మార్గమని, దీన్ని వెంటనే రద్దు చేయాలని ఐక్య ఉపాధ్యాయ సమాఖ్య (యూటీఎఫ్) అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎన్. వెంకటేశ్వర్లు, కేఎస్ఎస్ ప్రసాద్‌లు డిమాండ్ చేశారు. ఇదొక దుర్మార్గమైన చర్యఅని ఆగ్రహం వ్యక్తం చేశారు. పాత పెన్షన్ స్కీమ్‌ను పునరుద్ధరించడమే ఉద్యోగ, ఉపాధ్యాయుల ఆకాంక్ష అని తెలిపారు.

# మరో సారి గద్దెనెక్కనున్న కేపీ శర్మ ఓలి!..



నేపాల్ మాజీ ప్రధాని కేపీ శర్మ ఓలి మరోసారి గద్దెనెక్కనున్నారు. ప్రస్తుత ప్రధాని పుష్ప కమల్ దహాల్ అలియాస్ ప్రచండ విశ్వాస పరీక్షలో ఓడిపోవడంతో నేపాల్ ప్రధాని పీఠం కేపీ శర్మ ఓలిని వరించింది. ఓలిని ప్రధానిగా పొత్తు పక్షాలు అంగీకరించాయి. దీంతో ఓలిని కొత్త ప్రధానిగా నేపాల్ అధ్యక్షుడు రామచంద్ర పౌడెల్ నియమించారు. రేపు ప్రధానిగా కేపీ శర్మ ఓలి మరో సారి ప్రమాణస్వీకారం చేయనున్నారు. నేపాల్ లో సంకీర్ణ ప్రభుత్వం అధికారంలో ఉంది. ఒప్పందం ప్రకారం ప్రధానిగా ఉన్న ప్రచండ అధికార బదలాయింపుకు అంగీకరించకపోవడంతో కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ నేపాల్- యూనిఫైడ్ మార్క్సిస్ట్ లెనినిస్ట్ తమ మద్దతు ఉపసంహరించుకుంది. దీంతో ప్రచండ విశ్వాస తీర్మాణాన్ని ఎదుర్కోవాల్సి వచ్చింది. శుక్రవారం జరిగిన విశ్వాస పరీక్షలో ప్రచండకు మద్దతుగా కేవలం 63 ఓట్లు మాత్రమే రావడంతో ఆయన ఓడిపోయారు. దీంతో నేపాల్ లో కొత్త ప్రభుత్వానికి శ్రీకారం చుట్టారు. కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ నేపాల్.. నేపాల్ కాంగ్రెస్ తో కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు సిద్ధమైంది. సభలో అతి పెద్ద పార్టీగా ఉన్న నేపాల్ కాంగ్రెస్ తో మాజీ ప్రధాని కేపీ శర్మ ఓలి నేతృత్వంలోని సీపీఎన్- యూఎంఎల్ పార్టీ వారం కిందట ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు ఒప్పందం కుదుర్చుకుంది. అనంతరం ప్రచండకు మద్దతు ఉపసంహరించుకుంటున్నట్లు ప్రకటించింది. ఈ ఒప్పందం అనంతరం నేపాలీ కాంగ్రెస్ చీఫ్ షేర్ బహదూర్ దేవ్‌బా, ఓలిని తదుపరి ప్రధానిగా ఆమోదిస్తున్నట్లు తెలిపారు. వీరి మధ్య ఒప్పందం ప్రకారం 18 నెలలు ఓలి, అనంతరం మిగిలిన కాలం దేవ్‌బా ప్రధాని పదవి చేపట్టనున్నారు. కాగా 275 మంది సభ్యులున్న నేపాలీ పార్లమెంట్ లో నేపాలీ కాంగ్రెస్ కు 89 సీట్లు ఉండగా.. సీపీఎస్- యూఎంఎల్ కి 78 సీట్ల బలం ఉంది. ఇరు పార్టీలు కలవడంతో ఆ సంఖ్య మెజారిటీ అవసరమైన 138 సీట్లు కంటే ఎక్కువగా ఉంది.

# ఆ మంత్రి పదవిపై ఆశలు

**విజయవాడ, జూలై 15 (పీపుల్స్ మోటివేషన్) :**

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఏది చేసినా దానికో లెక్క ఉంటుంది డిప్యూటీ సీఎం పవన్ సినీ డైలాగ్ నాకో లెక్కంటుంది గుర్తు చేసేలా చంద్రబాబు యాక్షన్ ఎప్పుడూ సస్పెన్స్‌గానే ఉంటుంది. నాలుగోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన సీఎం చంద్రబాబు తొలిసారే 24 మందిని తన క్యాబినెట్‌లోకి చేర్చుకున్నారు. సంఖ్యాపరంగా ఏపీ క్యాబినెట్‌లో 25 మందిని చేర్చుకోవచ్చు. కానీ, చంద్రబాబు వ్యూహాత్మకంగా ఒక్క ఖాళీని వదిలేశారు. ఇలా ఆ ఒక్కటి ఎందుకు భర్తీ చేయలేదని మంత్రివర్గం కొలువుదీరిన నుంచి ఇప్పటివరకు తెలుగు తమ్ముళ్లు చెవులు గొణుక్కుంటున్నారు. ఇక మంత్రి పదవులు రాని లీడర్లు అయితే తమ కోసమే ఆ ఖాళీ ఉంచేశారని ఆశతో కాలం గడిపేస్తున్నారు. కానీ, బాబు వ్యూహం ఏంటో ఎవరికీ అంతుచిక్కడం లేదు. క్యాబినెట్‌లో ఒక్క ఖాళీ వదిలేయడంతో ఇటు టీడీపీ అటు మిత్రపక్షాలైన జనసేన, బీజేపీ నుంచి ఆశావహులు మంత్రి పదవిపై భారీ ఆశలు పెట్టుకుంటున్నారు. ఒకరు కాదు ఇద్దరు కాదు.. ఆశావహుల లెక్క చెప్పమంటే వన్ ఈస్ హండ్రెడ్ అబౌ అన్నటుగా వంద మందికి పైనే మంత్రి పదవి కోసం కలలు కంటున్నారు. ఇందులో ఎమ్మెల్యేలతోపాటు కొందరు ఎమ్మెల్సీలు.. ఎమ్మెల్సీ హామీతో ఎన్నికల్లో గట్టిగా పనిచేసిన సీనియర్లు ఉన్నారు. దీంతో చంద్రబాబు క్యాబినెట్ బెర్త్‌ను ఎప్పుడు పూర్తిస్తారా? అని అంతా ఎదురుచూసేలా ఆ ఒక్క ఖాళీ ఊరిస్తోంది. చంద్రబాబు రాజకీయ చాణక్యుడు. ఆయన రాజకీయం ఎవరికీ ఒక పట్టాన అర్థం కాదు. ఆయన అన్ని మంత్రి పదవులూ ఇచ్చేసి మరీ ఒక్క బెర్త్‌ని అలా ఉంచడం దేనికి సంకేతం మంటూ మరికొంతమంది నేతలు చర్చించుకుంటున్నారు. అసలు ఎవరి కోసం ఆ ఒక్క బెర్త్‌ను పెండింగ్‌లో ఉంచారనేది ఆసక్తికర చర్చకు దారితీస్తోంది. ప్రస్తుతం చంద్రబాబు నేతృత్వంలోని ఎన్‌డీఏ కూటమి ప్రభుత్వానికి 164 మంది సభ్యుల బలం ఉంది. ఇందులో 24 మంది ఇప్పటికే మంత్రులుగా ఉన్నారు. మరికొందరికి ప్రభుత్వ చీఫ్‌విప్, విప్ పదవులు కట్టబెట్టనున్నారు. ఐతే ఖాళీగా ఉన్న ఒక్క మంత్రి పదవిపై పలువురు సీనియర్లు కన్నేశారు. సీఎంపై ఒత్తిడి పెంచేందుకు రకరకాల మార్గాల ద్వారా ప్రయత్నిస్తున్నారు. అటు శ్రీకాకుళం నుంచి ఇటు అనంతపురం వరకు చాలా మంది మంత్రి పదవి కోసం ఆశగా ఎదురుచూస్తున్నారు. శ్రీకాకుళం జిల్లా నుంచి ప్రస్తుతం మంత్రి అచ్చెన్నాయుడు ఒక్కరే ప్రాతినిధ్యం వహిస్తుండగా, ఆ జిల్లా నుంచి కాళింగ సామాజిక వర్గానికి చెందిన కూన రవికుమార్ కూడా బెర్త్ ఆశిస్తున్నారు. అదేవిధంగా విజయనగరం నుంచి కళావెంకటరావు, విశాఖ నుంచి గంటా శ్రీనివాసరావు మంత్రి చాన్స్ రాకపోదా? అనే ఆశతోనే కాలం గడుపుతున్నారు.

**ఉభయ గోదావరి జిల్లాల నుంచి?**

ఇక ఉభయ గోదావరి జిల్లాల నుంచి ఇప్పటికే ఎక్కువ మందికి ప్రాధాన్యం కల్పించగా, సీనియర్ నేత రఘురామకృష్ణంరాజు, చింతమనేని ప్రభాకర్ తమ వంత ప్రయత్నాలు చేస్తున్నారు. మరోవైపు కృష్ణా గుంటూరు జిల్లాల నుంచి దేవినేని ఉమా, మండలి బుద్ధప్రసాద్, ధూళిపాల్ల నరేంద్ర, ఆలపాటి రాజా కూడా గుర్తింపు కోసం తహతహలాడుతున్నారు. ఉమా, రాజా పొత్తుల్లో తమ సీట్లను త్యాగం చేశారు. వీరికి ఎమ్మెల్సీగా అవకాశం ఇస్తామని హామీ ఇస్తున్నారు. ఈ ఇద్దరూ మంత్రి పదవి కోసం ఎదురుచూస్తున్నారు. ఇక నెల్లూరు జిల్లాకు చెందిన కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, రాయలసీమ ప్రాంతానికి చెందిన కాల్వ శ్రీనివాసులు, పరిటాల సునీత, కోట్ల జయప్రకాశ్‌రెడ్డి, పలమనేరు ఎమ్మెల్యే అమర్‌నాథ్‌రెడ్డి, పీలేరు ఎమ్మెల్యే కిశోర్‌కుమార్‌రెడ్డి వంటివారూ అవకాశం ఇవ్వకపోతారా? అన్నట్లే ఎదురుచూస్తున్నారు. ఇదే సమయంలో బీజేపీ, జనసేన కూడా మరో మంత్రి పదవిని ఆశిస్తున్నాయి. ఇంతమందిని ఆశగా ఎదురుచూసేలా చేసిన ఆ ఒక్క ఖాళీ.. సిట్టింగ్ మంత్రులను సైతం భయపెడుతోందట ప్రస్తుతం క్యాబినెట్‌లో ఉన్న మంత్రుల ఫెర్ఫార్మెన్స్ సరిగా లేకపోతే విస్తరణలో ఊస్టేంగేనని ఇప్పటికే హెచ్చరికలు జారీ చేశారు సీఎం చంద్రబాబు. దీంతో ఆ ఒక్కఖాళీ ఉండటం వల్ల ఎప్పుడైనా విస్తరణ జరిగే అవకాశం ఉందని దీంతో తమ పదవి మూన్నాళ్ల ముచ్చటగా మిగిలిపోతుందేమోనని మంత్రులు సైతం ఆందోళన చెందుతున్నారు. మొత్తానికి సీఎం చంద్రబాబు వ్యూహాత్మకంగా ఉంచిన ఒక్క ఖాళీ అందరినీ అటెన్షన్‌లో పెడుతోందంటున్నారు.

# కుప్పంలో వైసీపీ ఖాళీ...



**తిరుపతి, జూలై 15 (పీపుల్స్ మోటివేషన్) :**

కుప్పం.. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అడ్డా..! 1989 నుంచి చంద్రబాబును తిరుగులేని నాయకుడిగా నిలబెట్టిన నియోజకవర్గం. అయితే 2019 సార్వత్రిక ఎన్నికల్లో చంద్రబాబు గెలిచినా, ఆ ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన వైసీపీ కుప్పంలో పట్టు కోసం ప్రయత్నం చేసింది. సత్తా చాటేందుకు సర్వశక్తులు ఒడ్డింది. ఇందులో భాగంగానే చిత్తూరు జిల్లాలో చంద్రబాబు రాజకీయ ప్రత్యర్థిగా ఉన్న పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి హవా నడిచింది. 2019 సార్వత్రిక ఎన్నికల్లో చంద్రబాబు భారీ మెజారిటీకి గండి కొట్టిన వైసీపీ చంద్రబాబు విజయాన్ని మాత్రం నిలువరించ లేకపోయింది. ఆ తర్వాత జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ వైసీపీ పట్టు సాధించింది. కుప్పం మున్సిపాలిటీ తోపాటు అన్ని మండలాలపై పట్టు నిలుపుకుంది. 2024 సార్వత్రిక ఎన్నికల్లోనూ ప్రదర్శించాలని భావించిన వైసీపీకి కోలుకోలేని దెబ్బ తగిలింది. చంద్రబాబుకు గట్టి పోటీని ఇచ్చేందుకు అన్ని ప్రయత్నాలు చేసింది. ఎన్నో ప్రలోభాలకు ప్రయత్నించింది. అయితే లక్ష ఓట్ల మెజారిటీ లక్ష్యంగా క్యాంపెయిన్ చేసిన టీడీపీ కేడర్ కుప్పంలో వరుసగా చంద్రబాబుకు ఎనిమిదో విజయాన్ని అందించింది. దాదాపు 50 వేల మెజారిటీ తో కుప్పం చంద్రబాబును నాలుగో సారి సీఎంను చేసింది. దీంతో ఒక్కసారిగా కుప్పంలో పొలిటికల్ సీన్ రివర్స్ అయింది. గత 5 ఏళ్లలో కుప్పంలో టీడీపీని ఇరుకునపెట్టేందుకు ప్రయత్నం చేసిన వైసీపీని ముప్పుతిప్పలు పెట్టేందుకు టీడీపీ శ్రేణులకు ఛాన్స్ దొరికింది. రివర్స్ గేమ్ ఆడేందుకు టీడీపీ కేడర్ కూడా సన్నద్ధం అయ్యింది. ఈ నేపథ్యంలోనే కుప్పంలో టిడిపి పూర్తి ఆధిపత్యాన్ని ప్రదర్శించే ప్రయత్నం చేస్తుంది. అయితే ఇప్పటికే వైసీపీ ముఖ్య నేతలు, సానుభూతిపరులు నెల రోజులుగా కుప్పంకు దూరంగానే ఉండటంతో రివెంజ్ పాలిటిక్స్‌కు ఇంకా పూర్తిగా తెర తీయని పరిస్థితి నెలకొంది. వైసీపీ ఓడిపోయిన తరువాత కుప్పం ముఖం చూడాలంటేనే భయపడే పరిస్థితి ఆ పార్టీ నేతలకు ఎదురైంది. కుప్పంకు రాకుండా దూరం నుంచే పరిస్థితిని అంచనా వేసుకుంటున్న వైసీపీ నేతలు సేఫ్ జోన్ లో ఉండాలని భావిస్తున్నారు. టీడీపీ తీర్థం పుచ్చుకునేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నారు. ముఖ్యంగా కుప్పం మున్సిపాలిటీలోని వైసీపీ కౌన్సిలర్లు గంప గుత్తుగా టీడీపీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నారు. ఈ మేరకు టీడీపీ హై కమాండ్ ను కలిసేందుకు ఆ పార్టీ గేటు ముందు వెయిట్ చేస్తున్నారు.

కుప్పం మునిసిపాలిటీ లో 25 వార్డులు ఉండగా ఆరుగురు టీడీపీ కౌన్సిలర్లు ఉండగా, 19 మంది వైసీపీ కౌన్సిలర్లు ఉన్నారు. కుప్పం మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్ తోపాటు 11 మంది కౌన్సిలర్లు పసుపు కండువా కలుపుకునేందుకు హై కమాండ్ వద్దకు వెళ్లేందుకు ప్రయత్నించారు. కానీ, గ్రీన్ సిగ్నల్ లేకపోవడంతో వెయిటింగ్ లో ఉన్నారు. మరికొద్ది మంది టీడీపీలో చేరేందుకు అవకాశం వస్తే చాలు అనుకున్నట్లు సైకిల్ పై సవారీకి సిద్ధమైయ్యారు. తెలుగుదేశం పార్టీ హై కమాండ్ వలసలకు తలుపులు తీస్తే పార్టీ పిర్యాయింపులకు సిద్ధంగా ఉన్న వైసీపీ కౌన్సిలర్లు, పార్టీ నేతలు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు మూకుమ్మడిగా టీడీపీ తీర్థం పుచ్చుకోనున్నారు. అయితే గత ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వంలో ఇబ్బందులు, దాడులు, కేసులకు గురైన టీడీపీ నేతలు వైసీపీ లీడర్స్ ఎంట్రీకి బ్రేకులు వేస్తున్నారు. అధికారంలో ఉండగా కుప్పంలో టీడీపీ శ్రేణులను అన్ని విధాలా ఇబ్బంది పెట్టిన వైసీపీ నేతలను ఎట్టి పరిస్థితుల్లోనూ చేర్చుకోవద్దని హుకుం జారీ చేస్తున్నారు. ఇందులో భాగంగానే టీడీపీ వైపు చూస్తున్న కుప్పం మునిసిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్ ఆసుపత్రిపై దాడి చేసి రాకను ముందుగానే అడ్డుకునే ప్రయత్నం చేశారు. దీంతో వైసీపీ నేతలకు టీడీపీలో ఎంట్రీకి ఛాన్స్ లేదన్న సంకేతాన్ని ఇచ్చారు. ఇక కుప్పంలో వైసీపీ నే కనిపించకుండా చేయాలంటే ఆ పార్టీకి చెందిన ప్రజా ప్రతినిధులతో పాటు నేతలకు గాలం వేసి తీరాల్సిందేనన్న ఆలోచన కూడా ఆ పార్టీలో ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో అదే జరిగితే ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌కు క్యూ కట్టే వైసీపీ నేతల సంఖ్యతో ఆ పార్టీ కుప్పంలో ఖాళీ అవుతుందన్న చర్చ నడుస్తోంది. ఇదే జరిగితే కుప్పంలో రివర్స్ గేమ్ తో వైసీపీ ఇరుకన పడక తప్పదేమో అంటున్నారు రాజకీయ విశ్లేషకులు.

# టీడీపీ, వైసీపీ మధ్య మాటలయుద్ధం



**విశాఖపట్టణం, జూలై 15 (పీపుల్స్ మోటివేషన్) :**

ఉత్తరాంధ్ర అభివృద్ధిపై టీడీపీ, వైసీపీ మధ్య మాటలయుద్ధం సాగుతోంది. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖలో తమ హయాంలో అభివృద్ధి సాధించిందని తెలుగుదేశం చెబుతుంటే ఉత్తరాంధ్రకు టీడీపీ చేసిందేమీ లేదని వైసీపీ ఆరోపిస్తోంది. తాజాగా ఆ ప్రాంతంలో చంద్రబాబు పర్యటించటం.. కూటమికి అద్భుతవిజయం కట్టబెట్టిన మూడు జిల్లాల అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇవ్వటంతో వైసీపీ నేతలు ఉలిక్కిపడుతున్నారు. గత ఎన్నికల్లో తాను గెలిస్తే.. విశాఖను రాజధానిగా చేయటంతో పాటు అక్కడ నుంచే పాలన చేస్తామన్న జగన్.. ఆ ప్రాంతానికి చేసిందేమీ లేదనేది జనం మాట. రాజధాని అంటూ ప్రకటన చేశారు తప్ప.. అక్కడ అభివృద్ధి ఏదనేది టీడీపీ ఆరోపణ. కాబట్టి ఉత్తరాంధ్రపైనే ఇరుపార్టీల నేతల మధ్య వాగ్వాదం సాగుతోంది. సీఎం హోదాలో తొలిజిల్లా పర్యటనను ఉత్తరాంధ్రలో సీఎం చంద్రబాబు పెట్టుకున్నారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పథకం ద్వారా ప్రతి ఎకరానికీ నీరిస్తామని హామీ ఇచ్చారు. అనకాపల్లికి తాగు, సాగు నీరిస్తే తన జన్మ ధన్యం అవుతుందన్నారు. ప్రజలు గెలవాలి.. రాష్ట్రం నిలబడాలనే సంకల్పంతోనే పని చేస్తున్నామని చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రభుత్వం చేసే పనులు ఏ విధంగా జరుగుతున్నాయో.. ప్రజలంతా గమనించాలన్నారు. దీంతో పాటు సీఐఐ సదస్సు, మెడ్‌కో ప్రతినిధులతోనూ భేటీ అయ్యి అభివృద్ధి అంశాలు, పెట్టుబడులపై సీఎం చర్చించారు. ఉత్తరాంధ్రపై చంద్రబాబు సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నారని ఎద్దేవా చేశారు మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్. జగన్‌ను విమర్శించడంపై పెట్టిన శ్రద్ధ అభివృద్ధిపై పెట్టాలని సూచించారు. తాము ఉత్తరాంధ్ర కోసం చాలా చేశామని.. టీడీపీ నేతలు మాటలు మాని.. అభివృద్ధి చేసి చూపించాలని అన్నారు. వైసీపీ నేతలపై విమర్శలు మాని.. ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలని మాజీమంత్రి పేర్ని నాని అన్నారు. గతంలో చంద్రబాబు ఇచ్చిన హామీలను మర్చిపోయారని.. మళ్లీ అభివృద్ధి అంటూ జనంలోకి వస్తున్నారని ఆరోపించారు. ఎన్నికల్లో చెప్పిన విధంగా పనులు చేసి చూపించాలంటూ సవాల్ చేశారు పేర్నినాని. మాజీ మంత్రులు పేర్ని నాని, గుడివాడ అమర్నాథ్‌లు మతి భ్రమించి మాట్లాడుతున్నారన్నారు. సోషల్ మీడియాలో వైసీపీ చేస్తున్న తప్పుడు ప్రచారాలపై కౌంటరిచ్చారు బుద్దా వెంకన్న. కూటమి సర్కారు.. ఉత్తరాంధ్ర అభివృద్ధికి కట్టుబడి ఉందని.. చెప్పినవన్నీ పూర్తి చేస్తామంటూ కౌంటర్ ఇచ్చారు. ఇచ్చిన హామీలను జగన్ నెరవేర్చలేదు కాబట్టే.. వైసీపీని జనం తిరస్కరించారని.. ఈ విషయాన్ని ఆ పార్టీ నేతలు గుర్తు పెట్టుకోవాలని సూచించారు. మొత్తానికి ఎన్నికల్లో ఓటమి తర్వాత ఇప్పుడిప్పుడే తేరుకుంటున్న వైసీపీ నేతలు.. టీడీపీపై విమర్శలు చేయటం ద్వారా ఉనికి చాటుకునే యత్నాలు చేస్తున్నారని రాజకీయవర్గాలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నాయి.

# విశాఖ వైసీపీ విలవిల.. ఎక్కడా కనిపించని వైసీపీ నేతలు

**విశాఖపట్టణం, జూలై 15 (పీపుల్స్ మోటివేషన్) :**

అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత ఉమ్మడి విశాఖ జిల్లాలో వైసీపీ నేతలు పూర్తి సైలెంట్ మోడ్‌లోకి వెళ్లిపోయారు. అధికారంలో ఉండగా రాష్ట్రస్థాయిలో చక్రం తిప్పిన జిల్లా నేతలు ఇప్పుడు ఎక్కడా కనిపించడం లేదు. దాదాపు నెల రోజులుగా చాలా మంది లీడర్లు బయటకే రావడం లేదు. తమ ఓటమికి కారణాలేంటనే కనీస సమీక్ష కూడా చేయడం లేదు. ముఖ్యంగా పార్టీ అధికారంలో ఉండగా, మంత్రి పదవులను అనుభవించిన వారు ఎక్కడా కనిపించకపోవడం పార్టీలో హాట్‌టాపిక్‌గా మారుతోంది. విశాఖ జిల్లాలో వైసీపీకి ఎందరో నాయకులు ఉన్నారు. ఆ పార్టీ అధికారంలో ఉండగా, విశాఖను పరిపాలన రాజధాని చేస్తామని ఎంతో హడావిడి చేసింది. స్థానిక నేతలకు పార్టీలోనూ, ప్రభుత్వంలోనూ పెద్దపీట వేసింది. మాడుగుల మాజీ ఎమ్మెల్యే బూడి ముత్యాలనాయుడు, భీమిలి మాజీ ఎమ్మెల్యే అవంతి శ్రీనివాసరావు, అనకాపల్లి మాజీ ఎమ్మెల్యే గుడివాడ అమర్‌నాథ్‌లకు మంత్రివర్గంలో ప్రాతినిధ్యం కల్పించింది వైసీపీ. ఐతే ఈ ముగ్గురూ ఈ ఎన్నికల్లో ఓడినా.. అమర్‌నాథ్ తప్ప, మిగిలిన ఇద్దరూ ఆచూకీ లేకుండా పోయారని క్యాడర్ అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే రుషికొండ ప్యాలెస్‌పై తెగ హడావుడి చేస్తే అమర్‌నాథ్ తప్ప ఏ ఒక్క వైసీపీ నేత కూడా పల్లెత్తు మాటాడలేదు. దీంతో వైసీపీ ఆత్మరక్షణలో పడిపోవాల్సివచ్చింది. పార్టీ అధికారంలో ఉండగా అధికారం అనుభవించిన నేతలు ఓటమి తర్వాత సైలెంట్ అవడాన్ని కార్యకర్తలు ఆక్షేపిస్తున్నారు. రాష్ట్రంలో జిల్లాలకు జిల్లాల్లోనే వైసీపీ తుడిచిపెట్టుకుపోగా, విశాఖ జిల్లా మాత్రం ఆ పార్టీకి గౌరవం దక్కేలా రెండు ఎమ్మెల్యే, ఓ ఎంపీ సీటులో గెలిపించారు ఓటర్లు. ఇక ఓ రాజ్యసభ ఎంపీ, ముగ్గురు ఎమ్మెల్సీలు కూడా వైసీపీ తరపున ఉన్నారు. అంటే రాష్ట్రంలో మరే జిల్లాలోనూ లేనంత సంఖ్యలో ఆరుగురు ప్రజాప్రతినిధులు ఉమ్మడి విశాఖ నుంచి వైసీపీకి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. కానీ, వీరెవరూ ఎన్నికల ఫలితాల తర్వాత కనిపించలేదు. విశాఖ, అనకాపల్లిలో నిర్మించిన వైసీపీ జిల్లా కార్యాలయాలకు ప్రభుత్వం నోటీసులు జారీ చేసినా ఏ ఒక్కరూ స్పందించలేదు. మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ తప్ప, మిగిలిన నేతలు అంతా పార్టీ గప్‌చుప్ అన్నట్లే వ్యవహరిస్తున్నారు. జిల్లాలో వైసీపీకి బలమైన నేతలు ఉన్నారని ఇన్నాళ్లు క్యాడర్ మురిసిపోయేవారు. చోడవరం మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ, యలమంచిలి ఎమ్మెల్యే రమణమూర్తి రాజు, విశాఖ దక్షిణ ఎమ్మెల్యే వాసుపల్లి గణేశ్‌కుమార్ గతంలో దూకుడుగా వ్యవహరించి ఆయా నియోజకవర్గాల్లో సర్వం తామే అన్నట్లు చక్రం తిప్పేవారు. ఐతే పార్టీ ఓడిపోయాక వీరెవరూ కార్యకర్తలను పట్టించుకోవడం లేదని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. గ్రేటర్ విశాఖ కార్పొరేషన్‌తోపాటు జిల్లా పరిషత్‌లోనూ వైసీపీయే అధికారంలో ఉంది. కానీ, ప్రభుత్వం మారిన తర్వాత ఈ పదవుల్లో ఉన్న నేతలు సైతం పార్టీపరమైన పనులకు దూరంగానే ఉంటున్నారు. ఇలా మొత్తం ఉమ్మడి విశాఖ జిల్లాలో వైసీపీ ముఖ్య నేతలు పత్తాలేకుండా పోవడంపై కార్యకర్తలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్యేలు, ఎంపీలుగా పోటీ చేసిన నేతల కోసం తామెంతో త్యాగాలు చేసి.. క్షేత్రస్థాయిలో పోరాడితే.. ఇప్పుడెవరూ పట్టించుకోవడం లేదంటున్నారు. ఇదే అదునుగా అధికార పక్షం టార్గెట్ చేస్తుండటంతో చాలా మంది దిగువ స్థాయి నేతలు బటయకు రావడానికి కూడా భయపడుతున్నారు. కష్టకాలంలో అండదండగా నిలవాల్సిన నేతలే తప్పించుకు తిరిగితే తమ పరిస్థితి ఏంటని నిలదీస్తున్నారు. మొత్తానికి నేతల అజ్ఞాత వాసంతో విశాఖ వైసీపీ విలవిల్లాడిపోతోంది.



తెలుగు దినపత్రిక
# పీపుల్స్ మోటివేషన్
People's Motivation
మంగళవారం । జులై । 16 । 2024


## అల్లం టీతో ఆరోగ్య ప్రయోజనాలు..



వర్షాకాలం మొదలైంది అంటే చాలు ఈ చలికి వేడివేడిగా ఏదో ఒకటి తాగాలని,తినాలని అనిపిస్తూ ఉంటుంది. మరియు ఈ సీజన్ లోనే ఎన్నో రోగాలు మనల్ని చుట్టూముడుతూ ఉంటాయి.ఆ రోగాలను తగ్గించుకోవడానికి మన శరీరంలో రోగనిరోధక శక్తి కూడా అంతే ఎఫెక్ట్ గా పని చేయాలి.అటువంటి రోగ నిరోధక శక్తి పెంచుకోవడానికి అల్లం టీ చాలా బాగా ఉపయోగపడుతుంది.అంతేకాక రోజు అల్లం టీ తీసుకోవడం వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు చేకూరుతాయని వైద్య నిపుణులు సూచిస్తూ ఉన్నారు.మరి అవేంటో మనము తెలుసుకుందామా..

**అల్లం టీ తయారు చేసుకునే విధానం..**

అల్లం టీ తయారు చేసేందుకు ముందుగా గిన్నెలో రెండు టేబుల్ స్పూన్ల అల్లం తరుగు,ఒక గ్లాస్ నీరు,ఒక గ్లాసు పాలు వేసి బాగా మరిగించాలి.ఇందులో తీయదనం కోసం బెల్లం కానీ,తేనే కానీ వాడుకుంటే చాలా మంచిది. రోజు అల్లం టీ తాగడం వల్ల ఇందులో మ్యాంగనీస్, మెగ్నీషియం,కాపర్,జింక్,విటమిన్ %ఎ%6, యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు పుష్కలంగా లభిస్తాయి.దీనితో రోగనిరోధక శక్తి పెరగడమే కాకుండా,పొట్ట నొప్పి,కీళ్ల వాపులు,కీళ్ల నొప్పులు తొందరగా తగ్గుముఖం పడతాయి. వర్షం మొదలైంది అంటే చాలు చాలామందికి దగ్గు, జలుబు,జ్వరంతో బాధపడుతూ ఉంటారు.అలాంటి వారికి రోజుకో కప్పు అల్లం టీ ఇవ్వడం వల్ల,అందులోని యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు వారి రోగనిరోధక శక్తిని పెంచి,వైరల్ మరియు బ్యాక్టీరియల్ వ్యాధులు రాకుండా కాపాడుతాయి.

అంతేకాక ఇప్పుడు ఆహారపు అలవాట్ల కారణంగా శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ పెరిగి,ఆరోగ్యానికి ఎంతో హాని కలుగచేస్తోంది.సాధారణంగా అల్లంకు చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి మంచి కొలెస్ట్రాల్‌ను పెంచె గుణం ఉంటుంది.కావున అలాంటి వారికి పచ్చి అల్లం లేదా అల్లం నీరు,అల్లం టీ ఇవ్వడం వల్ల చెడు కొలెస్ట్రాల్ కరిగిపోతుంది.అధిక బరువు,ఊబకాయం వంటి సమస్యలు తలెత్తకుండా ఉంటాయి. అలాగే దీర్ఘకాలిక రోగమైన క్యాన్సర్‌కు విరుగుడుగా కూడా అల్లం బాగా పనిచేస్తుంది.ఇందులో కొలొరెక్టర్, లివర్ క్యాన్సర్లపై పోరాడే గుణాలు పుష్కళంగా లభిస్తాయి.దీంతో రోజూ అల్లం టీ తీసుకోవడంతో చాలా రకాల క్యాన్సర్ల ముప్పు నుంచి బయటపడవచ్చు. కావున ప్రతి ఒక్కరు రోజుకు ఒక కప్పు అల్లం టీ తాగడం చాలా ఉత్తమం.

## వేపతో అద్భుత ప్రయోజనాలు?

వేప చెట్టు వల్ల చాలా రకాల లాభాలు ఉన్నాయి. వేప చెట్టు సంపూర్ణ ఆరోగ్యాన్ని పెంచుతుందనే సంగతి అందరికీ తెలిసిందే. వేప రుచి చేదుగా ఉన్నా కానీ ఇందులోని గుణాలు మనల్ని ఖచ్చితంగా అనేక వ్యాధుల నుంచి కాపాడతాయి.కడుపునొప్పి, ఆకలి లేకపోవడం ఇంకా చర్మ వ్యాధులు, గుండె, రక్తనాణాల వ్యాధులను వేప ఈజీగా తగ్గిస్తుంది. అలాగే అల్సర్, బర్నింగ్, గ్యాస్, కంటి రుగ్మతలకు కూడా ఈ వేప చక్కని పరిష్కారంగా పని చేస్తుంది. వేప చెట్టులో బెరడు, ఆకులు, పువ్వులు, గింజలు, కలప, నూనె ఇంకా పిట్టు ఇలా అన్ని భాగాలు ఆరోగ్యం పెంచడంలో చాలా ఉపయోగపడుతుంది. ఇక వేప పుల్లలో ఉన్న గుణాలలు దంతాలకు బలాన్నిస్తాయి. ఇవి మన పళ్ళని చాలా దృఢంగా ఉంచుతాయి. రోగనిరోధక శక్తిని పెంచడానికి,వేప ఆకులను ఉదయాన్నే ఖచ్చితంగా నమలాలి.ఎందుకంటే దీని కారణంగా, శరీరంలో పేరుకుపోయిన టాక్సిన్స్ మలవిసర్జన సమయంలో చాలా సులభంగా బయటకు వస్తాయి.ఇంకా ఇది కాకుండా మీరు వేప ఆకు నీటిని కూడా త్రాగవచ్చు.ఈ పద్ధతి ఆరోగ్యానికి కూడా చాలా ప్రభావవంతంగా ఉంటుంది. ఇది రోగనిరోధక శక్తిని బాగా పెంచుతుంది. వేప ఆకుల నీటిని తాగడం వల్ల రక్తం ఈజీగా శుద్ధి అవుతుంది. అలాగే వేప ఆకు చర్మం జుట్టు ఆరోగ్యానికి కూడా చాలా రకాలుగా మంచి చేస్తుంది.ఇంకా అలాగే వేప ఆకు వికారం, వాంతులు నుండి కూడా ఈజీగా ఉపశమనం ఇస్తుంది. ఇది రూట్ నుండి %ఖు×% ఇన్ఫెక్షన్ అలాగే కడుపులో పురుగులను తొలగించడంలో చాలా బాగా సహాయపడుతుంది. ఇంకా అలాగే ఇది వాపును తగ్గించడానికి కూడా పనిచేస్తుంది. అలాగే సహజమైన డిటాక్సిఫైయర్, పిట్టను సమతుల్యం చేస్తుంది, వాతాన్ని పెంచుతుంది. ఇది కళ్ళకు కూడా మంచిది.అలాగే ఈ వేప దంతాలకు కూడా చాలా మేలు చేస్తుంది.దీనితో మనం బ్రష్ చేయడం ద్వారా, దంతాలు చాలా దృఢంగా మారతాయి. వాటిలో ఎలాంటి ఇన్ఫెక్షన్ ఉండదు. ఇక చెవి నొప్పికి వేపనూనెను పూయడం వల్ల కూడా మంచి ఉపశమనం లభిస్తుంది.



## తల నొప్పిగా ఉందా..!



కొంతమందికి అదే పనిగా తలనొప్పి వస్తూంటుంది. తలనొప్పికి ఒకటి అంటూ కారణం ఉండదు. పని ఒత్తిడి, నిద్రలేమి, టెన్షన్, జన్యుపరమైన సమ్యలు ఇలా రకరకాల కారణాలు ఉంటాయి. తలనొప్పి వల్ల విపరీతమైన చిరాకు, కోపం, అసహనం కలుగుతాయి. ఒక్కోసారి తలనొప్పి విపరీతంగా ఉంటే కొంత మందికి వాంతులు కూడా అవుతాయి. అయితే తలనొప్పికి భరించలేక ట్యాబ్లెట్స్ వేసుకుంటూంటారు. అలా ట్యాబ్లెట్స్ వేసుకున్నా.. ప్రమాదం ఉందండోయ్. అలా కాకుండా ముందుగా కొన్ని టిప్స్ పాటిస్తే ఆ సమస్యకు చెక్ పెట్టొచ్చు. అవేంటో ఓసారి చూసేద్దాం.తలనొప్పికి డీ హైడ్రేషన్ కూడా ఒక కారణం కావచ్చు. కాబట్టి తలనొప్పిగా అనిపిస్తున్నప్పుడు ఒక గ్లాస్ నీళ్లు తాగడం ఉత్తమం. గంధాన్ని నుదుటిపై రాసినా ఉపశమనం పొందవచ్చు. తలనొప్పిగా ఉన్నప్పుడు కాస్త గోరువెచ్చని నీటితో తల స్నానం చేస్తే చక్కటి రిలీఫ్ వస్తుంది.పంటినొప్పి, కంటి నొప్పి ఉన్నా కూడా అది తలనొప్పికి దారి తీస్తుంది. ఎక్కువ సమయం ఆహారం తీసుకోకపోయినా తలనొప్పి వస్తుంది. తలనొప్పిగా ఉన్నప్పుడు కాస్త ప్రశాంతంగా కూర్చొని.. బ్రీథింగ్ వర్కౌట్స్ చేసినా కూడా చాలా మంచిది. ఇది తలకు ఆక్సిజన్ ని అందించి సహాయం చేస్తోంది. మెదడుకి సంబంధించిన నరాలు చెవి ప్రాంతాన్ని కలిపి ఉంటాయి. చెవి వెనుక భాగంలో కాస్త మస్తాజ్ చేసి, కిందికి పైకి కొద్దిగా లాగడం మంచిది. నుదురు, తలపై మసాజ్ చేసుకోవడం, నాసికా రంధ్రాలపై నుంచి కింది దాకా మసాజ్ చేయడం, ఐస్ తో కూడా నుదుటిపై మసాజ్ చేసుకోవచ్చు.

## ఈ కొత్తిమీర వంటకం

- **ఆరోగ్యానికి ఎంత మంచిదంటే?**

కొత్తిమీరలో చాలా రకాల ఆరోగ్య ప్రయోజనాలు దాగి ఉన్నాయి. మన ఆరోగ్యానికి చాలా మేలు చేసే ఈ కొత్తిమీరతో మనం కొత్తిమీర రైస్ ను కూడా తయారు చేసుకోవచ్చు.ఈ కొత్తిమీర రైస్ చాలా రుచిగా ఉంటుంది.దీనిని తయారు చేయడం కూడా చాలా ఈజీ.మనకు ఇంట్లో తినగా మిగిలిన అన్నంతో కూడా ఈ కొత్తిమీర రైస్ ను తయారు చేసుకోవచ్చు. చాలా రుచిగా ఉండే కొత్తిమీర రైస్ ను ఎలా తయారు చేసుకోవాలో ఇప్పుడు మనం తెలుసుకుందాం. ముందుగా మీరు కళాయిలో ఒక టేబుల్ స్పూన్ నూనె వేసి దానిని వేడి చేయాలి. ఇక ఆ నూనె వేడయ్యాక పచ్చిమిర్చి, టమాట ముక్కలు వేసి ఒక 2 నిమిషాల పాటు వేయించాలి.తరువాత కొత్తిమీర వేసి కలపాలి. ఆ తరువాత దీనిపై మూత పెట్టి కొత్తిమీర, టమాట ముక్కలు పూర్తిగా మెత్తగా అయ్యే దాకా మగ్గించాలి. ఆ తరువాత స్టవ్ ఆఫ్ చేసి వీటిని చల్లారనివ్వాలి. తరువాత వీటిని జార్ లోకి తీసుకుని దానిని మెత్తని పేస్ట్ లాగా చేసుకోవాలి. తరువాత కళాయిలో నూనెని వేసి వేడి చేయాలి. ఆ నూనె వేడయ్యాక మసాలా దినుసులు కూడా వేసి వేయించాలి. తరువాత జీడిపప్పు, వెల్లుల్లి రెబ్బలని వేసి వేయించాలి. ఇక ఇవి కొద్దిగా వేగిన తరువాత ఉల్లిపాయ ముక్కలు కూడా వేసి వేయించాలి.ఆ ఉల్లిపాయ ముక్కలు వేగిన తరువాత అల్లం వెల్లుల్లి పేస్ట్ వేసి కూడా వేయించాలి. దీనిని పచ్చి వాసన పోయే దాకా వేయించిన తరువాత మిక్సీ పట్టుకున్న కొత్తిమీర పేస్ట్ అందులో వేసి కలపాలి. దీనిపై మూత పెట్టి నూనె పైకి తేలే దాకా వేయించిన తరువాత ఉప్పు వేసి కలపాలి. తరువాత ఉడికించిన అన్నం అందులో వేసి కలపాలి. దీనిని అంతా కలిసేలా కలుపుకున్న తరువాత మూత పెట్టి మరో 5 నిమిషాల పాటు అలాగే ఉంచి స్టవ్ ఆఫ్ చేసుకోవాలి. ఇలా చేయడం వల్ల చాలా రుచిగా ఉండే కొత్తిమీర రైస్ తయారవుతుంది. దీనిని రైతాతో తింటే ఎంతో రుచిగా ఉంటుంది. తరచూ చేసే రైస్ వెరైటీలతో పాటు అప్పుడప్పుడూ ఇలా కొత్తిమీర రైస్ ను కూడా మీరు తయారు చేసుకుని తినవచ్చు. దీనిని అందరూ చాలా ఇష్టంగా తింటారు.

## రోజు ఈ పొడి వాడితే చాలా బలంగా అవుతారు?

ఇప్పుడు చెప్పే పొడిని వాడడం వల్ల శరీరానికి కావల్సిన పోషకాలన్నీ ఈజీగా లభిస్తాయి.అలాగే నీరసం, బలహీనత వంటి సమస్యలు మన దరి చేరకుండా ఉంటాయి. రోజంతా కూడా చాలా ఉత్సాహంగా పని చేసుకోవచ్చు. ఇంకా అంతేకాకుండా ఈ పొడిని వాడడం వల్ల రక్తహీనత సమస్య తగ్గుతుంది. ఎముకలు చాలా ధృడంగా తయారవుతాయి. అలాగే కీళ్ల నొప్పులు, మోకాళ్ల నొప్పులు వంటి సమస్యలతో బాధపడే వారు ఈ పొడిని వాడడం వల్ల చాలా మంచి ఫలితం



ఉంటుంది.ఇంకా అలాగే ఈ పొడిని వాడడం వల్ల కంటి చూపు కూడా బాగా మెరుగుపడుతుంది.ఇంకా కంటికి సంబంధించిన సమస్యలు రాకుండా ఉంటాయి. అలాగే చర్మం, జుట్టు ఆరోగ్యం కూడా బాగా మెరుగుపడుతుంది.ముఖ్యంగా పిల్లలకు ఈ పొడిని ఇవ్వడం వల్ల వారిలో ఎదుగుదల చక్కగా ఉంటుంది. వారి జ్ఞాపక శక్తి పెరుగుతుంది. వారిలో ఎముకలు, కండరాలు చాలా ధృడంగా తయారవుతాయి. ఈ పొడిని ఎలా తయారు చేసుకోవాలో ఇప్పుడు తెలుసుకుందాం.ఈ పొడిని తయారు చేసుకోవడానికి మనం ఒక కప్పు ఫూల్ మఖనాను, పావు కప్పు బాదంపప్పును, పావు కప్పు వాల్ నట్స్ ను, పావు కప్పు పల్లీలను, పావు కప్పు జీడిపప్పును, మూడు టీ స్పూన్ల సోంపు గింజలను, మూడు స్పూన్ల పుచ్చగింజల పప్పును, ఒక టీ స్పూన్ మిరియాలను ఇంకా రుచికి తగినన్ని ఎండు ఖర్జూరాలను ఉపయోగించాల్సి ఉంటుంది. ముందుగా మీరు కళాయిలో జీడిపప్పు, బాదంపప్పు, పల్లీలు, వాల్ నట్స్ అలాగే ఫూల్ మఖనా వేసి దోరగా వేయించి గిన్నె లోకి తీసుకోవాలి.ఆ తరువాత అదే కళాయిలో మిరియాలు, ఎండు ఖర్జూరం ముక్కలు, సోంపు గింజలు ఇంకా పుచ్చగింజల పప్పు వేసి వేయించాలి. తరువాత వీటిని కూడా అదే గిన్నెలోకి తీసుకోవాలి. ఇప్పుడు వీటన్నింటిని తీసుకొని మెత్తని పొడిలా మిక్సీ పట్టుకుని గాలి తగలకుండా గాజు సీసాలో నిల్వ చేసుకోవాలి.ఇక ఈ పొడిని ఒకేసారి తయారు చేసుకుని నెలరోజుల పాటు నిల్వ చేసుకోవాలి.అవసరమైతే ఇందులో పటిక బెల్లం పొడిని కూడా మీరు వేసుకోవచ్చు.ఇక ఇలా తయారు చేసుకున్న పొడిని ప్రతి రోజూ ఒక టేబుల్ స్పూన్ మోతాదులో గోరు వెచ్చని పాలల్లో కలిపి తీసుకోవాలి. ఇలా ఈ పొడిని తీసుకోవడం వల్ల శరీరంలో రోగ నిరోధక శక్తి చాలా ఈజీగా పెరుగుతుంది. ఇంకా ఎలాంటి అనారోగ్య సమస్యలు రాకుండా ఉంటాయి. అలాగే ఇన్ఫెక్షన్ ల బారిన పడకుండా ఉంటాము. జీర్ణశక్తి కూడా మెరుగుపడుతుంది. ఈ విధంగా మన ఇంట్లోనే సులభంగా ఈ పొడిని తయారు చేసుకుని వాడడం వల్ల సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందవచ్చు.

## ఈ సమస్యలు ఉన్నవారు

- **అస్సలు పాలు తాగకండి..**

పాలు తాగడం వల్ల ఎన్నో రకాల ప్రయోజనాలు ఉన్నాయి అన్న విషయం తెలిసిందే. పాలలో ప్రొటీన్లు, విటమిన్ ఏ, బీ1, బీ1, బీ2, బీ12, బి6 , డీ, క్యాల్షియం, మెగ్నీషియం, పొటాషియం, జింక్, ఫాస్ఫరస్ పాంథోనిక్ యాసిడ్, సెలీనియమ్, నియాసిన్ లాంటి పోషకాలు లభిస్తాయి. ప్రతిరోజూ పాలు తాగడం వల్ల రోగనిరోధక శక్తి మెరుగుపడుతుంది. పాలు తాగితే ఎముకలు, దంతాలు ఆరోగ్యంగా, బలంగా ఉంటాయి. ఎముకలకు కావాల్సిన క్యాల్షియం కూడా పల్లో లభిస్తుంది. జీర్ణక్రియ మెరుగుపడుతుంది. గుండె ఆరోగ్యాన్ని రక్షించుకోవచ్చు. చర్మం, జుట్టు హెల్తీగా ఉంటాయి. రోజు పాలు తాగడం వల్ల మానసిక ఆరోగ్యానికీ ఎంతో మేలు జరుగుతుంది. పాలలో ఇన్ని ప్రయోజనాలు ఉన్నప్పటికీ, కొంతమంది వ్యక్తులు, ముఖ్యంగా కొన్ని రకాల సమస్యలు ఉన్నవారు పాలు తాగితే ప్రమాదకరం అంటున్నారు వైద్యులు. మరి ఎటువంటి సమస్యలు ఉన్నవారు పాలు తాగకూడదో ఇప్పుడు మనం తెలుసుకుందాం.. ఫ్యాటీ లివర్ సమస్యతో బాధపడే వారు పాలు తాగకూడదు. లివర్‌లో కొవ్వు పేరుకుపోవడాన్ని ప్యాటీ లివర్ అని అంటారు. లివర్‌లో కొవ్వు పేరుకుపోయి ఇన్ఫ్లమేషన్‌కు దారితీస్తుంది. అలాగే లాక్టోస్ అసహనం ఉన్నవారు పాలు తాగకూడదట. చిన్న ప్రేగు తగినంత లాక్టేజ్ ఉత్పత్తి చేయకపోతే లాక్టోస్ అసహనం వచ్చే అవకాశం ఉంది. ఇది ఇది పాలలో చక్కెరను జీర్ణం చేయడానికి ఒక ఎంజైమ్. పాలు తాగిన ముప్పై రెండు గంటల తర్వాత మీకు ఏదైనా కడుపులో అసౌకర్యం ఉంటే లాక్టోస్ అసహనం ఉన్నట్లు నిర్ధరించుకోండి. పాలు తాగిన తర్వాత కడుపు ఉబ్బరం, ఎసిడిటీ, వాంతులు, విరేచనాలు, కడుపు నొప్పి వంటి సమస్యలు ఎదురైతే వాళ్లు పాలు తాగకపోవడమే మంచిది. చాలామందికి పాలు తాగిన తర్వాత కడుపులో తిప్పడం, ఇబ్బందిగా అనిపించడం, వికారంగా అనిపించడం వంటి సమస్యలు ఎదురవుతాయి. కొంతమంది వ్యక్తులు పాలు తాగిన తర్వాత భయపడుతూ ఉంటారు. ఇలాంటి వ్యక్తులు పాలకు దూరంగా ఉండటమే మంచిది. ప్రోస్టేట్ క్యాన్సర్, బ్రెస్ట్ క్యాన్సర్, అండాశయ క్యాన్సర్ వంటి క్యాన్సర్ ఉన్నవారు పాలు తాగకపోవడమే మంచిది. పాలు తాగిన తర్వాత.. ఊపిరి తీసుకోవడంలో ఇబ్బంది, వాంతులు, మలం నుంచి రక్తం వస్తుంటే పాలు తాగవద్దు. ఈ లక్షణాలకు అర్థం మీకు మిల్క్ అలర్జీ ఉన్నట్లు. ఇలాంటి వ్యక్తులు పాలు అస్సలు తాగకూడదు. గుండె సమస్యలు ఉన్నవారు పాలు తాగకూడదు.



తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation






## వచ్చే నెలలోనే కిరణ్ అబ్బవరం, నటి రహస్య గోరక్ వివాహం

నటుడు కిరణ్ అబ్బవరం, నటి రహస్య గోరక్ వివాహానికి ముహూర్తం ఖరారైంది. వచ్చే నెలలో వీరి పెళ్లి జరగనుంది. తనకు కాబోయే భర్త కిరణ్ అబ్బవరం పుట్టినరోజును పురస్కరించుకుని రహస్య ఈ విషయాన్ని బయటపెట్టారు. ఆయనకు బర్త్‌డే విషెస్ చెబుతూ ఇన్‌స్టాలో ఆసక్తికర పోస్ట్ పెట్టారు. 'రాజావారు రాణిగారు' సమయం నుంచి నిశ్చితార్థమైన నాటివరకూ వీరిద్దరూ కలిసి దిగిన పలు ఫొటోలు, వీడియోలతో స్పెషల్ వీడియో క్రియేట్ చేసి దాన్ని అభిమానులతో పంచుకున్నారు. 'హ్యాపీ బర్త్‌డే కిరణ్ అబ్బవరం. మరో 38 రోజుల్లో నిన్ను.. మై హస్బెండ్ అనేందుకు ఆశగా ఎదురుచూస్తున్నా' అని ఆమె క్యాప్షన్ జత చేశారు. 2019లో విడుదలైన 'రాజావారు రాణిగారు'తోనే కిరణ్ తెరంగేట్రం చేశారు. ఇందులో రహస్య కథానాయికగా నటించారు. రొమాంటిక్ డ్రామాగా రూపొందిన ఈ సినిమా ప్రేక్షకులను అలరించింది. ఆ మూవీ షూటింగ్‌లోనే ఇద్దరి మధ్య ఏర్పడిన స్నేహం.. ప్రేమగా మారినట్లు తెలుస్తోంది. మార్చిలో వీరి నిశ్చితార్థం జరిగింది. కిరణ్ ప్రస్తుతం 'క' కోసం వర్క్ చేస్తున్నారు. పాన్ ఇండియా ఫిల్మ్‌గా ఇది విడుదల కానుంది. సుజీత్, సందీప్ దీనికి దర్శకత్వం వహిస్తున్నారు. సోమవారం ఆయన పుట్టినరోజును పురస్కరించుకుని 'క' టీజర్ విడుదల చేశారు.

## కన్నడ నటుడు, నిర్మాత రక్షిత్‌శెట్టి పై కేసు



కన్నడ నటుడు, నిర్మాత రక్షిత్‌శెట్టి పై కేసు నమోదైంది. తమ సంస్థకు చెందిన పాటలు కాపీ కొట్టారని పేర్కొంటూ ఎంఆర్‌టీ మ్యూజిక్ కంపెనీ ఆయనపై పోలీసులకు ఫిర్యాదు చేసింది. 'న్యాయ ఎల్లిదే', 'గాలిమాతు' చిత్రాల్లోని పాటలను రక్షిత్, ఆయనకు చెందిన నిర్మాణసంస్థ పరంవా స్టూడియోస్ 'బ్యాచిలర్ పార్టీ'లో కాపీ కొట్టారని తెలియజేసింది. తమ పర్మిషన్ తీసుకోకుండా ఇలా చేయడం ఏమాత్రం సరికాదని పేర్కొంది. ఎఫ్‌ఐఆర్ నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈ విషయంపై స్పందించమని కోరుతూ రక్షిత్‌కు నోటీసులు జారీ చేశారు. దిగంత్, అచ్యుత్‌కుమార్, యోగేశ్ ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'బ్యాచిలర్ పార్టీ'. పరంవా స్టూడియోస్ పతాకంపై రక్షిత్ శెట్టి నిర్మించారు. జనవరిలో విడుదలైన ఈ సినిమా మిశ్రమ స్పందనలకే పరిమితమైంది. ప్రస్తుతం ఇది అమెజాన్ ప్రైమ్ వేదికగా అందుబాటులో ఉంది. ఆయా పాటలకు సంబంధించిన హక్కుల విషయమై గతంలో ఎంఆర్‌టీ స్టూడియోస్, రక్షిత్ శెట్టి సమావేశమైనప్పటికీ ఎలాంటి ప్రయోజనం లేకపోయిందని సమాచారం.

## నాలుగేళ్ల నాటి డ్యాన్స్ కట్‌పై ట్రోల్సా ?

హైదరాబాద్: తన డ్యాన్స్‌ను ట్రోల్ చేస్తూ సోషల్‌మీడియా వేదికగా ఓ నెటిజన్ పెట్టిన పోస్ట్‌పై నటి అనసూయ స్పందించారు. పారదర్శక, గౌరవప్రదమైన విమర్శలను తాను ఆహ్వానిస్తానని చెప్పారు. 'నా మానసిక ప్రశాంతతను దృష్టిలో ఉంచుకొని కొన్ని విషయాలపై స్పందించకూడదని నిర్ణయించుకున్నా. మహానటి సావిత్రమ్మకు నివాళిగా దాదాపు నాలుగేళ్లక్రితం ఓ ఈవెంట్‌లో నేనిచ్చిన ప్రదర్శనలోని కొన్ని డ్యాన్స్ మూమెంట్స్‌ను ట్రోల్ చేయడం.. వాటికి ఇలా అవమానకర రీతిలో విమర్శలు చేయడం బాధాకరం. ఇక్కడ నా గురించి చెప్పట్లేదు.. నివాళులకు సంబంధించిన విషయాల్లో ఇలా చేయడం ఆ గొప్ప వ్యక్తులను అవమానపర్చినట్లే..! మర్యాదపూర్వకమైన విమర్శలను నేను ఎప్పుడూ స్వాగతిస్తా. ఆ కార్యక్రమంలో నా మొత్తం ప్రదర్శన చూసిన తర్వాత మీరు ఒక నిర్ణయానికి రండి' అని ఎక్స్ (ట్విటర్)లో పోస్ట్ చేశారు. అనసూయ ప్రస్తుతం వరుస సినిమాల్లో యాక్ట్ చేస్తున్నారు. 'పుష్ప 2'తోపాటు 'ఫ్లాష్‌బ్యాక్', 'వోల్ఫ్' వంటి తమిళ చిత్రాల్లో కీలక పాత్రలు పోషిస్తున్నారు.

## వైవిధ్యంగా తంగలాన్ మూవీ చిత్రీకరణ

కథానాయకుడు చియాన్ విక్రమ్ ఎంపిక చేసుకునే పాత్రలు చాలా వైవిధ్యంగా ఉంటాయి. ప్రస్తుతం తంగలాన్ చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు. కాలా, కబాలి వంటి సినిమాలు రూపొందించిన దర్శకుడు పా.రంజిత్ దర్శకత్వంలో విక్రమ్ కథానాయకుడిగా నటిస్తున్న చిత్రం తంగలాన్. ఈ చిత్రాన్ని పా.రంజిత్ తనదైన శైలిలో అందరూ అబ్బుర పడేలా చిత్రీకరించారని యూనిట్ వర్గాలు చెప్పారు. ఇక విడుదలైన ఈ థియేట్రికల్ ట్రైలర్ చూస్తుంటే తప్పకుండా ఈ చిత్రాన్ని థియేటర్‌లో ఎక్స్‌పీరియన్స్ చేయాల్సిన సినిమాలా అనిపిస్తుందని అంటున్నారు విక్రమ్ అభిమానులు. తంగలాన్ బంగారు నిధుల నేపథ్యంలో యథార్థ సంఘటనలతో తీసిన చిత్రంలా కనిసిస్తుంది. విజువల్స్ ఆకట్టుకునే విధంగా వున్నాయి. మేకింగ్‌లో రిచ్‌నెస్, ప్రొడక్షన్ క్వాలిటీస్ కనిపిస్తున్నాయి. విక్రమ్ ఈ చిత్రంలో అటవి జాతికి చెందిన వీరుడిలాగా? ఇప్పటి వరకు కెరీర్‌లో పోషించనటువంటి వైవిధ్యమైన పాత్రలో కనిపిస్తున్నారు. ఈ పాత్ర కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకుని, కొన్నివారాల పాటు విక్రమ్ ఉపవాసాలు వున్నాడని తెలిసింది. ఈ పాత్ర కోసం విక్రమ్ చాలా హార్డ్ వర్క్ చేశారని తెలుస్తుంది. ఆయన చాలా బరువు తగ్గారు. ఇక ఈ ట్రైలర్ లో ఆ అటవీ ప్రాంతంలో బంగారు నిధులు ఉన్నాయని బ్రిటీషర్లు గుర్తించి అక్కడి గిరిజన తెగ ప్రజలను సహాయం కోరుతారు. ఈ క్రమంలో నిధుల తవ్వకం మొదలు పెడుతారు. అప్పుడు అక్కడి ప్రజలు ఎదురుకునే ప్రమాదాల నుండి ప్రాణాలకు తెగించి కాపాడే పాత్రలో విక్రమ్ కనిపించనున్నాడు. తమ జాతి ప్రజలను కాపాడుకునే వీరుడిగా విక్రమ్ నటన మరో లెవల్‌లో వుంటుందని అంటున్నాయి చిత్ర వర్గాలు.. మాళవిక మోహనన్,పార్వతీలు డీ గ్లామర్ రోల్ లో నటిస్తున్నారు. తంగలాన్ ఆగష్టు 15 న విడుదల కానున్నట్లు సమాచారం.






## భారతీయుడు-2 నెగెటివ్ టాక్

### ప్రారంభ వసూళ్లు వీక్

దాదాపు 28 సంవత్సరాల క్రితం శంకర్ దర్శకత్వంలో రూపొందిన భారతీయుడు సినిమా ఎంతటి ఘన విజయం సాధించందో తెలిసిన విషయమే. దానికి సీక్వెల్ భారతీయుడు 2.ఈ నెల 12న ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చారు. అయితే ఫస్ట్ షో నుంచే ఈ సినిమాకు నెగెటివ్ టాక్ రావడం మొదటి భాగమైన భారతీయుడికి ధీటుగా లేకపోవడం వలన మూవీపై చాలా దెబ్బ పడింది. ఇక ఎన్నో అంచనాలతో చిత్రాన్ని వీక్షించడానికి వచ్చిన ప్రేక్షకులకు అడుగడుగునా అసంతృప్తికి గురిచేసిందని సినిమా రివ్యూలు చెబుతున్నాయి. దీనికి తోడు టిక్కెట్ల రేట్లు పెంచడం ఈ చిత్రానికి మైనస్ అనే చెప్పకోవాలి. తెలంగాణలో టిక్కెట్ల రేట్లు పెంచుకోవడానికి తెలంగాణ ప్రభుత్వంను అనుమతి కోరగా గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన విషయం తెలిసిందే. అయితే మల్టిప్లె క్సలలో 75 నుంచి 150 వరకు టిక్కెట్ల రేటు పెంచడానికి ప్రభుత్వం అనుమతిచ్చింది. ఈ చిత్రానికి ఉన్న వీక్ టాక్ తో ప్రారంభ వసూళ్లు కూడా లేకపోవడం గమనార్హం. ఇటీవల విడుదలై బ్లాక్ బస్టర్ గా నిలిచిన కల్కి 2898 ఏడీ సినిమాకు కూడా టిక్కెట్ల రేట్ల పెంపుదల కాస్త మైనస్ గానే మారిందని అందరి అభిప్రాయం. భారతీయుడు-2 కూడా టిక్కెట్ల రేట్లు పెంచడం, సినిమా ప్రేక్షకులను నిరాశపరిచిన విధానం వీటి ప్రభావం కలెక్షన్స్ పై పడే అవకాశం ఉందని విశ్లేషకులు చెబుతున్నారు. ఈ పరిస్థితిలో భారతీయుడు -2 కలెక్షన్స్ కష్టమే అంటున్నారు.

Printed, Published and Owned by M.RAMESH, H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh State, and Printing at PSR Printers, No.87-569, Beside, Chenchureddy Apartment, Madhava nagar,Kurnool - 518002 District, Andhrapradesh, Published from H.No. H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh, Editor : M.RAMESH, Mob : 8008622746,E-mail : peoplesmotivation22@gmail.com